www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com




akshithanews | akshithatelugudaily

సంపుటి : 14 సంచిక : 124 | శుక్రవారం 22, డిసెంబర్ 2023 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



# జ్యుడీషియల్ విచారణకు ఆదేశం

- మూడు అంశాలపై ఎంక్వైరీ
- కరెంట్ అనే సెంటిమెంట్‌ను గత ప్రభుత్వం ఆర్థిక అవసరాలకు వాడుకుంది
- 24 గంటల విద్యుత్ పంపిణీ చేశామని అబద్ధాలు చెబుతున్నారు
- తెలంగాణ ఉద్యమ సమయంలో పని చేసిన విద్యుత్ నిపుణులను మారుమూల ప్రాంతాలకు బదిలీ చేశారు
- విద్యుత్ రంగంపై అసెంబ్లీలో మాటల యుద్ధం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో

విద్యుత్ రంగంపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. దీనిపై చర్చ సందర్భంగా అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. తమ గత ప్రభుత్వంపై ప్రస్తుత ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. తప్పులు జరిగినట్టు మీరు భావిస్తుంటే జ్యుడీషియల్ ఎంక్వైరీ చేయించాలని సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గౌరవసభ్యుడే డిమాండ్ చేశారు కాబట్టి జ్యుడీషియల్ విచారణ జరిపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

## విద్యుత్ సరఫరా, ఉత్పత్తి గురించి అందరికీ తెలియాలనే శ్వేతపత్రం : మంత్రి భట్టి



2లో



## తెచ్చిన అప్పులతో ఎక్కడా నష్టం జరగలేదు.. ఆస్తులు పెంచాం

### మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి

దేశంలో 24 గంటల విద్యుత్‌ను అన్ని రంగాల వినియోగదారులకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయాన్ని నీతి ఆయోగ్ తన స్టేట్ ఎనర్జీ అండ్ క్లైమెట్ ఇండెక్స్‌లో ప్రకటించిందని గుర్తు చేశారు. శాసన సభలో విద్యుత్ రంగంపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో విద్యుత్ పరిస్థితిని ఆయన వివరించారు. 2014 జూన్ 2 నాటికి విద్యుత్ సంస్థల ఆస్తులు 44,438 కోట్లు ఉంటే.. అప్పు 22,423 కోట్లు ఉండేదని జగదీశ్ రెడ్డి తెలిపారు.

## సీఈసీ, ఈసీల నియామకంపై లోక్‌సభలో పాసైన బిల్లు




వార్త 2లో

# పార్లమెంట్ భద్రతపై కేంద్రం కీలక నిర్ణయం

ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

పార్లమెంట్ భద్రత పై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్ సెక్యూరిటీ విధులను సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కు అప్పగించింది. పార్లమెంట్ భద్రతలో ఢిల్లీ పోలీసుల స్థానంలో సీఐఎస్ఎఫ్ ను కేటాయిస్తూ.. కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ బుధవారం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇకపై కొత్త, పాత పార్లమెంట్ భవనాలు సీఐఎస్ఎఫ్ పరిధిలోకి వస్తాయి. సీఐఎస్ఎఫ్ అనేది కేంద్ర సాయుధ పోలీస్ దళంలో భాగంగా ఉంటుంది. ప్రస్తుతం ఇది ఢిల్లీలోని అనేక కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ భవనాలకు కాపలాగా ఉంటుంది. అణు, ఏరోస్పేస్ డొమైన్, విమానాశ్రయాలు, ఢిల్లీ మెట్రో ఇన్ స్టాలేషన్ లను కూడా కాపాడుతోంది. పార్లమెంట్ భవన సముదాయాన్ని సర్వే చేయాలని అధికారులు ఇప్పటికే ఆదేశించారు. తద్వారా సీఐఎస్ఎఫ్ భద్రత, అగ్నిమాపక విభాగాన్ని సమగ్ర నమూనాలో మోహరించడం సాధ్యం



అవుతుందని వెల్లడించారు. డిసెంబర్ 13న పార్లమెంట్ లో అలజడి జరిగిన విషయం తెలిసిందే. పార్లమెంట్ శీతాకాలం సమావేశాల సందర్భంగా నలుగురు దుండగులు లోక్ సభలోకి ప్రవేశించి గ్యాస్ క్యానిస్టర్లను ప్రయోగించారు. దీనిపై ప్రతిపక్షాలు కొద్ది రోజులుగా నిరసన చేపడుతున్నాయి.

## తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ నంబర్ వన్ : అక్బరుద్దీన్ ఒవైసీ



వార్త 2లో

## హైదరాబాద్‌లో 7 కొత్త కేసుల నమోదు



వార్త 2లో



వార్త 2లో

## 27న యథావిధిగా సింగరేణి ఎన్నికలు




## తెలంగాణలో విద్యుత్ కష్టాలకు కాంగ్రెస్సే కారణం : కేటీఆర్



వార్త 2లో

## ఏపీకి కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు

ఢిల్లీ: అక్షిత ప్రతినిధి :

ఏపీకి ముందస్తు ఎన్నికలు లేనట్లే? అని స్పష్టమవుతోంది. ఈ మేరకు ఏపీకి కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏపీ అసెంబ్లీ గడువు జూన్ 16తో ముగుస్తుందని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారుల బదిలీలపై కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు ఇచ్చింది.ఏపీతో పాటు 2024లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, ఒడిస్సా రాష్ట్రాలకు ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు జారీ చేసింది. మూడేళ్లకు పైగా ఒకే చోట పనిచేసిన అధికారులను వెంటనే బదిలీచేయాలని ఈసీ పేర్కొంది. సొంత జిల్లాల అధికారులను కూడా వేరే జిల్లాలకు బదిలీ చేయాలని స్పష్టం చేసింది.

# జ్యుడీషియల్ విచారణకు ఆదేశం

## మూడు అంశాలపై ఎంక్వైరీ
## కరెంట్ అనే సెంటిమెంట్‌ను గత ప్రభుత్వం ఆర్థిక అవసరాలకు వాడుకుంది
## 24 గంటల విద్యుత్ పంపిణీ చేశామని అబద్ధాలు చెబుతున్నారు
## తెలంగాణ ఉద్యమ సమయంలో పని చేసిన విద్యుత్ నిపుణులను మారుమూల ప్రాంతాలకు బదిలీ చేశారు
## విద్యుత్ రంగంపై అసెంబ్లీలో మాటల యుద్ధం
## రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

విద్యుత్ రంగంపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేతపత్రాన్ని విడుదల చేసింది. దీనిపై చర్చ సందర్భంగా అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. తమ గత ప్రభుత్వంపై ప్రస్తుత ప్రభుత్వం తప్పుడు ఆరోపణలు చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. తప్పులు జరిగినట్టు మీరు భావిస్తుంటే జ్యుడీషియల్ ఎంక్వైరీ చేయించాలని సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గౌరవసభ్యుడే డిమాండ్ చేశారు కాబట్టి జ్యుడీషియల్ విచారణ జరిపించడానికి తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అసెంబ్లీ వేదికగా చెపుతున్నా మూడు అంశాలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ వేయిస్తామని చెప్పారు. విద్యుత్ రంగంలో చోటు చేసుకున్న అవకతవకలు రాష్ట్ర ప్రజలందరికీ తెలియజేయాలనే శ్వేతపత్రాన్ని విడుదల చేశామని రేవంత్ తెలిపారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టులో వేల కోట్ల అవినీతి జరిగిందని ఆరోపించారు. మీ ఉద్దేశాలు ఏమిటో విచారణలో తేలుతాయని చెప్పారు. ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో విద్యుత్ కొనుగోళ్లపై విచారణకు ఆదేశిస్తున్నామని తెలిపారు. కేంద్రం తక్కువ ధరకు విద్యుత్ ఇస్తున్నా అధిక ధరకు ఛత్తీస్ గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్లకు ఒప్పందం చేసుకున్నారని చెప్పారు. రెండో అంశంగా 1,080 మెగావాట్ల భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్, మూడో అంశంగా యాదాద్రి పవర్ ప్రాజెక్టులపై కూడా విచారణకు ఆదేశిస్తున్నామని చెప్పారు. కరెంట్ అనే సెంటిమెంట్‌ను గత ప్రభుత్వం ఆర్థిక అవసరాలకు వాడుకుందని రేవంత్ మండిపడ్డారు. ఛత్తీస్ గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్లపై ఆనాడు ప్రశ్నించిన తమను అసెంబ్లీ నుంచి మార్షల్స్ చేత బయటకు గెంటించారని దుయ్యబట్టారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పని చేసిన విద్యుత్ నిపుణులను మారుమూల ప్రాంతాలకు బదిలీ చేశారని అన్నారు. 24 గంటల విద్యుత్ పంపిణీ చేశామని అబద్ధాలు చెపుతున్నారని విమర్శించారు.

### విద్యుత్ సరఫరా, ఉత్పత్తి గురించి అందరికీ తెలియాలనే శ్వేతపత్రం : మంత్రి భట్టి

తెలంగాణలో విద్యుత్ రంగం పరిస్థితి ఆందోళకరంగా ఉందని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైనప్పటి నుంచి కరెంటు నిరంతర సరఫరాకు ఎలాంటి చర్యలు తీసుకున్నారనే వివరాలతో శ్వేతపత్రాన్ని శాసనసభలో గురువారం ఆయన ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోని విద్యుత్ సరఫరా, ఉత్పత్తి గురించి అందరికీ తెలియాలనే శ్వేతపత్రం విడుదల చేస్తున్నామని తెలిపారు. పరిశ్రమల అభివృద్ధి, వ్యవసాయ రంగం పురోగతికి విద్యుత్ సరఫరానే వెన్నెముక అని చెప్పిన ఆయన.. రవాణా, సమాచార రంగాలు మనుగడ సాగించాలంటే విద్యుత్ సరఫరా చాలా ముఖ్యమన్నారు. విద్యుత్తే రాష్ట్ర ప్రజల నాణ్యమైన జీవనశైలిని సూచిస్తుందని చెప్పారు. విద్యుదుత్పత్తి సంస్థ(జెన్‌కో), విద్యుత్తు సరఫరా సంస్థ(ట్రాన్స్‌కో), ఉత్తర, దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ(డిస్కం)లకున్న రూ.81 వేల కోట్ల రుణాలు, రూ.50 వేల కోట్లకు పైగా నష్టాలు, గత తొమ్మిదిన్నరేళ్లలో తీసుకున్న చర్యలను ప్రస్తావించారు. అనంతరం దీనిపై శాసనసభలో చర్చ ప్రారంభమైంది.

### తెచ్చిన అప్పులతో ఎక్కడా నష్టం జరగలేదు.. ఆస్తులు పెంచాం... మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి

దేశంలో 24 గంటల విద్యుత్‌ను అన్ని రంగాల వినియోగదారులకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మాజీ విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ విషయాన్ని నీతి ఆయోగ్ తన స్టేట్ ఎనర్జీ అండ్ క్లైమెట్ ఇండెక్స్‌లో ప్రకటించిందని గుర్తు చేశారు. శాసన సభలో విద్యుత్ రంగంపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడారు. తెలంగాణలో విద్యుత్ పరిస్థితిని ఆయన వివరించారు. 2014 జూన్ 2 నాటికి విద్యుత్ సంస్థల ఆస్తులు 44,438 కోట్లు ఉంటే.. అప్పు 22,423 కోట్లు ఉండేదని జగదీశ్ రెడ్డి తెలిపారు. ఇప్పుడు ఆ అప్పులు 81,016 కోట్లు అవ్వగా.. ఆస్తుల విలువ 1,37,570 కోట్లకు పెంచామని వివరించారు. తెచ్చిన అప్పుతో ఎక్కడా నష్టం జరగలేదని.. ఆస్తులు పెంచామని వివరించారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రంలో పిల్లలకు పరీక్షలు వస్తున్నాయంటే.. పెద్దలకే పెద్ద పరీక్ష ఉండేదని గుర్తు చేశారు. పరీక్షలు వస్తున్నాయంటే.. కిరసనాయిల్ దేవులాడుకురావడం.. క్యాండిల్స్ కొనుక్కొచ్చుకునే పరిస్థితి ఉండేదన్నారు. ఒకప్పుడు పల్లెల్లో నీళ్లు కావాలంటే బోరుబావుల దగ్గరకు వెళ్లి తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉండేదన్నారు. అలా బోరుబావి దగ్గరికి పోయాక కరెంటు పోతే.. రెండు గంటలా? మూడు గంటలా? నాలుగు గంటలా? ఎన్ని గంటలు అక్కడే ఉండాలో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. బిందెడు నీళ్లు లేకుండా ఇంటికి పోతే ఎసరు పెట్టే పరిస్థితి లేదని గుర్తు చేశారు. ఆనాడు పరిశ్రమలు, వాణిజ్య రంగం, వ్యాపార రంగం, జనరేటర్ లేని ఏ ఒక్క షాపు, ఇన్వర్టర్ లేని ఇల్లు ఉండేదా? అని ప్రశ్నించారు. ప్రపంచంలో పారిశ్రామికవేత్తలు ధర్నా చేసిన మొట్టమొదటి సందర్భం సమైక్య పాలనలోనే హైదరాబాద్‌లో జరిగిందని అన్నారు.

## సీఈసీ, ఈసీల నియామకంపై లోక్‌సభలో పాసైన బిల్లు

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

ఎన్నికల సంఘం అధికారుల నియామకంపై కొత్త బిల్లును లోక్‌సభలో ఆమోదించారు. ఆ బిల్లు ప్రకారం నూతన చీఫ్ ఎన్నికల కమీషనర్, ఎన్నికల కమీషనర్లను నియమించనున్నారు. అయితే ఎన్నికల అధికారుల బిల్లుకు రాజ్యసభ గతంలోనే ఆమోదం వ్యక్తం చేసింది. ఎన్నికల అధికారుల నియామకం, సర్వీస్ పరిమితులు, ఆఫీసు కాల పరిమితి గురించి కొత్త బిల్లులో పొందుపరిచారు. అయితే ఎలక్షన్ ఆఫీసర్ల నియామకంపై పార్లమెంట్‌లో బిల్లు క్లియర్ కావడంతో ఇప్పుడు ఆ బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం వెళ్లనున్నది. బిల్లు గురించి లోక్‌సభలో చర్చ జరిగింది. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ దీనిపై మాట్లాడారు. 1991లో రూపొందించిన ఎన్నికల అధికారుల నియామకం బిల్లు అస్పష్టంగా ఉందని, ఆ బిల్లులోని లోపాలను తాజా బిల్లులో పూర్తి చేసినట్లు చెప్పారు. మూజవాణి ఓటు ద్వారా తాజా బిల్లును ఆమోదించారు.

## హైదరాబాద్‌లో 7 కొత్త కేసుల నమోదు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కరోనా గురించి యావత్ ప్రపంచం మరిచిపోతున్న తరుణంలో మళ్లీ కరోనా భూతం బెంబేలెత్తిస్తోంది. కరోనా కొత్త వేరియంట్ జేఎన్.1 కలవరపెడుతోంది. మన దేశంలో కూడా కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. దేశ వ్యాప్తంగా గత 24 గంటల్లో 358 కొత్త కేసులు నమోదయ్యాయి. ఇదే సమయంలో కరోనా కారణంగా ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఈ మూడు మరణాలు కూడా కేరళలో సంభవించాయి. కొవిడ్ సబ్ వేరియంట్ జేఎన్.1ను తొలుత కేరళలో గుర్తించారు. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే గత 24 గంటల్లో కొత్తగా 6 పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఈ కేసులన్నీ హైదరాబాద్ లోనే నమోదు కావడం గమనార్హం. ప్రస్తుతం 14 మంది కొవిడ్ చికిత్స పొందుతున్నారని వైద్య ఆరోగ్య శాఖ తెలిపింది. ఏపీలో కూడా కొత్త వేరియంట్ కేసులు నమోదయినట్టు సమాచారం. కొవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో, కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. కరోనా కట్టడికి అన్ని చర్యలను చేపట్టాలని అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచించింది. ఇప్పటికే పలు రాష్ట్రాలు మాస్క్ లు ధరించాలని ప్రజలకు సూచించాయి.

## తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ నంబర్ వన్ : అక్బరుద్దీన్ ఒవైసీ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ రాష్ట్రంగా నిలిచిందని ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. 24 గంటల నిరంతర విద్యుత్ అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ రంగ పరిస్థితిపై సభలో నిర్వహించిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా అక్బరుద్దీన్ మాట్లాడారు. అన్ని రంగాలకు 24 గంటల నిరంతర విద్యుత్ అందించిన రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు. తలసరి విద్యుత్ వినియోగంలో తెలంగాణ.. దేశ సగటు కంటే ఎక్కువగా ఉందన్నారు. పాతబస్తీలో గత ప్రభుత్వ హయాంలో రూ. 25 వేల కోట్ల అభివఅద్ధి జరిగింది. ప్రజాప్రతినిధిగా సమస్యలను ప్రస్తావించడం తన బాధ్యత అని స్పష్టం చేశారు. సమస్యలను పరిష్కరిస్తారో.. లేదో ప్రభుత్వ ఇష్టం అని ఒవైసీ పేర్కొన్నారు. 2014తో పోలిస్తే తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి భారీగా పెరిగింది. రాష్ట్రంలో విద్యుత్ లైన్లు, సబ్ స్టేషన్లను పెద్ద సంఖ్యలో పెంచారు. చాలాకాలం వరకు గఅహ వినియోగదారులకు కరెంట్ ఛార్జీలు పెంచలేదు. వ్యవసాయానికి విద్యుత్ సరఫరా భారీగా పెరిగింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జెన్‌కో ఆస్తులు రూ. 12 వేల 783 కోట్ల నుంచి రూ. 40 వేల 454 కోట్లకు పెరిగాయి. ప్రతి ఇంటికి 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. దాని గురించి ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన లేదు. గఅహజ్యోతి భారాన్ని ఇతర వినియోగదారులపై వేయొద్దు. ప్రభుత్వ శాఖల విద్యుత్ బిల్లులు నేరుగా డిస్కంలకు చెల్లించాలి అని అక్బరుద్దీన్ ఒవైసీ డిమాండ్ చేశారు.

## 27న యథావిధిగా సింగరేణి ఎన్నికలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సింగరేణి కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలు ఈ నెల 27న యథావిధిగా జరగనున్నాయి. డిసెంబరు 27లోగా ఎన్నికలను నిర్వహించాలని ప్రధాన న్యాయమూర్తితో కూడిన ధర్మాసనం అక్టోబర్‌లో ఉత్తర్వులు ఇచ్చింది. అయితే, మరోసారి ఎన్నికలు వాయిదా వేయాలని హైకోర్టులో సింగరేణి కంపెనీ మధ్యంతర పిటిషన్ వేసింది. దీనిపై విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఎన్నికలు వాయిదా వేయాలనే అభ్యర్థనను తోసిపుచ్చింది. దీంతో ముందుగా ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఈ నెల 27న ఎన్నికలు యథావిధిగా జరగనున్నాయి.

## 23న టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఈనెల 23న గాంధీభవన్ లో టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశం జరుగనుంది. టీపీసీసీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన 12 గంటలకు ఈ సమావేశం జరుగనుంది. ఏఐసీసీ ఇంచార్జ్ మానిక్ రావ్ ఠాక్రే, ఏఐసీసీ కార్యదర్శులు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, పీఏసీ సభ్యులు, టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, ఫ్రంటల్ అధ్యక్షులు సమావేశంలో పాల్గొననున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు ప్రకాశం హాలులో రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, డీసీసీ అధ్యక్షులు, అధికార ప్రతినిధులతో సమావేశం జరుగనుంది.

## తెలంగాణలో విద్యుత్ కష్టాలకు కాంగ్రెస్సే కారణం : కేటీఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో విద్యుత్ కష్టాలకు కాంగ్రెస్ పార్టీనే కారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. నీళ్లు, బొగ్గు లేని రాయలసీమలో, బొగ్గు లేని విజయవాడలో థర్మల్ పవర్ కేంద్రాలు నెలకొల్పుతారు. తెలంగాణలో ఆ రోజు విద్యుత్ కేంద్రాలు కట్టకుండా, రాష్ట్రం ఏర్పడే నాటికి 27 వందల మెగావాట్ల లోటు నష్టాలతో తమకు అప్పజెప్పారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో విద్యుత్ రంగ పరిస్థితిపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. 55 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ చరిత్ర, నిర్వాకాన్ని వైట్ పేపర్‌లో చాలా గొప్పగా స్పష్టంగా చెప్పింది. మాకు ప్రజలు 11 సార్లు అవకాశం ఇస్తే 2014 నాటికి ఆరు గంటల కరెంట్ మాత్రమే ఇచ్చామని, అంతటి అసమర్థత, చేతకానితనం మాది అని వారే ఒప్పుకున్నారు అని కేటీఆర్ తెలిపారు. కడపలో రాయలసీమ థర్మల్ పవర్ కేంద్రం పెట్టారు. అక్కడ బొగ్గు ఉందా..? నీళ్లు ఉన్నాయా..? విజయవాడలో బొగ్గు ఉందా..? ఇవాళ బాగా మాట్లాడుతున్నారు. తెలంగాణలో ఆ రోజు విద్యుత్ కేంద్రాలు కట్టకుండా, రాష్ట్రం ఏర్పడే నాటికి 27 వందల మెగావాట్ల లోటు నష్టాలతో తమకు అప్పజెప్పారు.

### తెలంగాణ బిడ్డలుగా గట్టిగా కొట్లాడినం..

మానకొండూరు నియోజకవర్గంలోని నేదునూరు, చేవెళ్ల నియోజకవర్గంలోని శంకర్‌పల్లిలో ఆనాడు యూపీఏ ప్రభుత్వం గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రాలు నెలకొల్పుతామని భూసేకరణ చేశారు. టీఆర్ఎస్ పార్టీగా ఆనాడు ఒక్క దగ్గర ధర్నా చేయలేదు. ఒక వ్యక్తికి వ్యతిరేకంగా ధర్నా చేయలేదు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న గ్యాస్ ఆధారిత కేంద్రాలు ఎందుకు పెట్టడం లేదు అని నిరసన వ్యక్తం చేశాం. బొగ్గు లేని విజయవాడలో థర్మల్ పవర్ కేంద్రం ఎందుకు పెడుతారు..? బొగ్గు, నీళ్లు లేని రాయలసీమలో ఎందుకు పెడుతారు..? అని నాడు తెలంగాణ ప్రయోజనాల కోసం తెలంగాణ బిడ్డలుగా గట్టిగా కొట్లాడినం. నిరసనలు వ్యక్తం చేశాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

### ఆ రెండు ప్రాజెక్టులను ఇప్పుడు టేకాఫ్ చేయండి..

ఈ దేశంలో గ్యాస్ ఆధారిత విద్యుత్ కేంద్రం సఫలమైందా..? నేదునూరులో గ్యాస్ అలాకేషన్ అయిందా..? ఆనాడు యూపీఏలో జైపాల్ రెడ్డి పెట్రోలియం శాఖ మంత్రిగా ఉండి, గ్యాస్ అలాకేషన్ చేయలేదు. గ్యాస్ అలాకేషన్ చేయలేదు కాబట్టి ఆ రెండు ప్రాజెక్టులు టేకాఫ్ కాలేదు. ఇప్పుడు టేకాఫ్ చేయండి మీది ప్రభుత్వం. నేదునూరు, శంకర్‌పల్లిలో ఇప్పుడు ఆ ప్రాజెక్టులు పెడుతామని ప్రభుత్వం హామీ ఇవ్వాలి. ఇవాళ నోటికొచ్చినట్టు అవమానిస్తున్నారు. అక్కడ అక్బరుద్దీన్ ఒవైసీని, ఇక్కడ మేం మాట్లాడుతుంటే మమ్మల్ని సీఎం అవమానిస్తున్నారు అని కేటీఆర్ మండిపడ్డారు.

## యాదాద్రి థర్మల్ ప్రాజెక్టుపై కోమటిరెడ్డి ఆరోపణలు..
### విచారణకు జగదీశ్ రెడ్డి డిమాండ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో విద్యుత్ రంగంపై శాసనసభలో స్వల్పకాలిక చర్చ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మధ్య వాడీ వేడీ చర్చ జరిగింది. ముందుగా యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో పెద్ద కుంభకోణం జరిగిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆరోపించారు. ఇందులో 10 వేల కోట్లను జగదీశ్ రెడ్డి తిన్నారని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి చేసిన వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి ధీటుగా స్పందించారు. కోమటిరెడ్డి చేసిన ఆరోపణలపై సిట్టింగ్ జడ్జితో లేదా కమిషన్‌తో విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని జగదీశ్ రెడ్డి కోరారు. ఆ విచారణలో దోషులు దొరికితే వాళ్లకు శిక్ష వేయాలన్నారు. లేదంటే ఆధారాలు లేకుండా అసంబద్ధ ఆరోపణలు చేసిన వారికి శిక్ష పడాలన్నారు. తప్పకుండా ఈ విషయం తేలాలని అన్నారు. ఇటువంటివి చాలా సందర్భాల్లో బయట మాట్లాడుతుంటే విన్నానని.. కానీ ఏ ఒక్కరోజు కూడా రియాక్ట్ కాలేదని చెప్పారు. ఇవన్నీ పనికిమాలిన మాటలు.. అర్థం లేని.. ఆధార రహితమైన మాటలు అని అన్నారు. ఇవన్నీ రికార్డుల్లోకి రావాలనే ఇన్ని రోజులు వెయిట్ చేశానని.. ఇవాళ రికార్డుల్లోకి వచ్చాయని అన్నారు. దీనిపై తప్పకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. మూడు అంశాలపై జ్యుడీషియల్ ఎంక్వైరీ చేసేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఆ విచారణతో పాటు.. కోమటిరెడ్డి వెంకటరెడ్డి చేసిన ఆరోపణలపై కూడా విచారణ చేయాలన్నారు. వారు చేసిన ఆరోపణలు అసంబద్ధమైతే తప్పకుండా శిక్ష పడాల్సిన అవసరం ఉందని పునరుద్ఘాటించారు. అది మీరు చేయగలుగుతారా? ప్రజా కోర్టులో తేలుస్తామా అనేది చూడాలన్నారు.



## తలసేమియా బాధితులు ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు అర్హులు కాదు : కేంద్రం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తలసేమియా, హీమోఫిలియా, సికిల్ సెల్ తదితర రక్త సంబంధిత రుగ్మతలతో బాధపడుతున్న వ్యక్తులు దివ్యాంగుల కేటగిరి కింద ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు అర్హులు కాదని సామాజిక న్యాయశాఖ స్పష్టం చేసింది. అయితే, 2016 దివ్యాంగుల హక్కు చట్టం కింద మూడు వ్యాధిగ్రస్తులను దివ్యాంగుల జాబితాలో చేర్చారు. దీంతో రిజర్వేషన్ తదితర ప్రయోజనాలను అందిస్తుందని భావించారు. రిజర్వేషన్లు అమలు చేయకపోవడంతో చట్టం ఉద్దేశం దెబ్బ తింటుందని పలువురు కార్యకర్తలు పేర్కొంటున్నారు. 2016 చట్టంలోని సెక్షన్ 34 ప్రకారం.. 'తలసేమియాతో సహా రక్త రుగ్మతలు ఉన్న వ్యక్తులు ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగాల్లో రిజర్వేషన్ల ప్రయోజనానికి అర్హులు కాదు' అని సామాజిక న్యాయ శాఖ సహాయ మంత్రి ప్రతిమా భూమిక్ స్పష్టం చేశారు. దృష్టి లోపం, వినికిడి లోపం, మస్తిష్క పక్షవాతం, కుష్టు వ్యాధి, మరుగుజ్జులు, యాసిడ్ దాడి బాధితులు, కండరాల బలహీనతతో సహా లోకోమోటర్ వైకల్యం, ఆటిజం, ఇంటలెక్చువల్ డిసెబిలిటీ, స్పెసిఫిక్ లర్నింగ్ డిసెబిలిటీ, మానసిక అనారోగ్యం తదితర బహుళ వైకల్యానికి ప్రభుత్వ ఉద్యోగాల్లో 4శాతం రిజర్వేషన్లు అందుబాటులో ఉన్నాయన్నారు. తలసేమియా రక్త రుగ్మతల బాధితులకు రిజర్వేషన్లు అమలు చేయకపోవడంపై కారణాలను ఎంపీలు రితేశ్ పాండే, శశి థరూర్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నలకు కేంద్రమంత్రి ప్రతిమా భూమిక్ సమాధానం ఇచ్చారు. పార్లమెంట్‌లో దివ్యాంగులచట్టం-2016లో చట్టం ఆమోదానికి ముందు కేంద్ర మంత్రిత్వ శాఖలు, రాష్ట్రాలు, యూటీలు, పౌర సంఘాలు, ఇరత వాటాదారులతో విస్తృతమైన సంప్రదింపులు జరిగాయన్నారు. ఢిల్లీలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అధ్యాపక సభ్యుడు, దివ్యాంగుల హక్కుల కార్యకర్త సతేందర్ సింగ్ మాట్లాడుతూ.. మూడు వ్యాధులను దివ్యాంగుల చట్టంలో చేర్చి.. ఆ తర్వాత రిజర్వేషన్లు అమలు చేయకపోవడంతో మొత్తం ప్రయోజనం దెబ్బతింటుందన్నారు. 2019 రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆ సమయంలో కోర్టు కేంద్రం స్పందన కోరింది. ఆ తర్వాత స్పందనను పరిగణలోకి తీసుకొని పిటిషన్‌ను కొట్టివేసింది.



# ఆరేళ్ల చిన్నారి ప్రాణాలను కాపాడిన అంకుర హాస్పిటల్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి :**



వైద్య నైపుణ్యం మరియు స్థిరత్వంకు అసాధారణమైన నిదర్శనంగా, ప్రముఖ స్త్రీ మరియు శిశు సంరక్షణ ఆసుపత్రి అయిన అంకుర హాస్పిటల్, వివిధ ప్రాణాంతక పరిస్థితులతో పోరాడుతున్న చిన్నారి ఉదంతం ఇది నారాయణఖేడ్ ప్రాంతం కు చెందిన దంపతులు యాదగిరి, స్రవంతి ల కూతురు పేరు గీతిక ఆరేళ్ల వయస్సు బాలిక ప్రాణాలను కాపాడింది. డెంగ్యూ-మల్టీ ఆర్గాన్ డిస్‌ఫంక్షన్ సిండ్రోమ్, పెర్ఫోరేషన్ పెరిటోనిటిస్ , ఫంగల్ సెప్సిస్‌తో బాధపడుతున్న బాలికకు జ్వరం, మూర్ఛలు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ప్రవర్తనలో మార్పు మరియు మలం లో రక్తం వంటి లక్షణాలు కనిపించడంతో పాటుగా పరిస్థితి విషమించడంతో మదీనాగూడ సెంటర్‌లోని అంకుర విమెన్ అండ్ చైల్డ్ హాస్పిటల్ కు తీసుకువచ్చారు. ఆమె తీవ్రమైన కాలేయ వైఫల్యం, మూత్రపిండ వైఫల్యం మరియు ప్రమాదకరంగా తక్కువ ప్లేట్‌లెట్ కౌంట్ తో బాధపడుతున్నట్లుగా ప్రాథమిక పరీక్షలు సూచించాయి. ఆమె పరిస్థితి అత్యంత విషమంగా ఉండటం తో వెంటనే ఆమె దగ్గరకు మదీనాగూడలోని అంకుర ఆసుపత్రికి చెందిన నిపుణుల బృందం హాజరైంది. ఆమెను ఆసుపత్రిలోని అత్యాధునిక లెవెల్ 3 పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (పిఐసియు)లో చేర్చారు. బాలిక పరిస్థితి అధునాతన ఇంటెన్సివ్ కేర్ జోక్యం మరియు పర్యవేక్షణను కోరింది. ఆమెను వెంటిలేటర్ సపోర్టుపై ఉంచారు, ఆమె రక్తపోటును మెరుగు పరచడానికి మందులు మరియు బ్లడ్ కౌంట్ స్థిరీకరించడానికి అవసరమైన మద్దతు అందించారు. ఆమెకు డెంగ్యూ సోకినట్లు విచారణలో తేలింది. "ఆమె చికిత్స యొక్క ప్రారంభ దశలలో ఆమె శ్వాసకోశ పనితీరులో గణనీయమైన మెరుగుదల కనిపించింది మరియు ప్రారంభ వెంటిలేటర్ మద్దతు తర్వాత, నాసల్ కాన్యులా మరియు గది గాలి ఆక్సిజన్‌కు మేము ఆమెను విజయవంతంగా తీసుకురాగలిగాము" అని డా. ఎస్ కళ్యాణ్ కుంచపూడి, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్, అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ అన్నారు. అయినప్పటికీ, రోగికి పెర్ఫోరేషన్ పెరిటోనిటిస్ అభివృద్ధి చెందడంతో వైద్య ప్రయాణం ఊహించని మలుపు తిరిగింది, ఇది డెంగ్యూ అనారోగ్యం యొక్క అరుదైన సమస్యలలో ఒకటి, అత్యవసర లాపరోటమీ దీనికి అవసరం. పీడియాట్రిక్ సర్జన్ డాక్టర్ జమీర్ అర్లికర్ చిన్న ప్రేగులో సుమారు 15 చిల్లులు కనుగొని విజయవంతంగా చికిత్స చేశారు . తొలుత కాస్త నయమవుతున్నట్లుగా కలిపించినప్పటికీ ఆ తరువాత ఆ బాలిక మరిన్ని సవాళ్లను ఎదుర్కొంది, అది రెండవ లాపరోటమీ మరియు ప్రేగు చికిత్స కు దారితీసింది. అదనంగా, ఆమె ప్రేగు యొక్క ఫంగల్ ఇన్ఫెక్షన్‌తో పోరాడింది, దీనితో ఆమెకు యాంటీ ఫంగల్ చికిత్సలు అవసరం పడ్డాయి. ఆమెకు మల్టీ ఆర్గాన్ డిస్‌ఫంక్షన్ సిండ్రోమ్ ఉంది, మరియు ప్రతి అవయవ వ్యవస్థను జాగ్రత్తగా పరిశీలించి, ఆమె వైద్య పరిస్థితిని స్థిరీకరించేందుకు వైద్యులు హాజరయ్యారు. "పీడియాట్రిక్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, నెఫ్రాలజిస్ట్ మరియు న్యూరాలజిస్ట్‌లతో సహా వివిధ పీడియాట్రిక్ సూపర్ స్పెషలిస్ట్‌ల నిపుణులచే స్థిరమైన పర్యవేక్షణతో ఐ సి యూ లో మల్టీడిసిప్లినరీ కేర్ అవసరమయ్యే పిల్లలలో ఆమె ఒకరు. ఆమె మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ – కిడ్నీ, లివర్, బ్లీడింగ్ – కోగ్యులేషన్ ను విజయవంతంగా నిర్వహించారు మరియు ఆమె వాటి నుండి పూర్తిగా కోలుకుంది" అని డాక్టర్ కళ్యాణ్ చెప్పారు. 6 వారాల పాటు ఆమె వివిధ పరిస్థితులతో పోరాడిన తరువాత వైద్య బృందం అనుకూలీకరించిన పునరావాస కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇప్పుడు రోగి మద్దతు లేకుండా నడవగలదు మరియు రాయడం మరియు పెయింటింగ్ చేయడం ప్రారంభించింది. "సుదీర్ఘమైన మరియు క్లిష్టమైన ప్రయాణం తర్వాత, ఆరేళ్ల చిన్నారి ఆరోగ్యం నిలకడ గా వున్న స్థితిలో విజయవంతంగా డిశ్చార్జ్ చేయబడింది" అని అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రన్ లోని పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ వసుధ బి సంతోషంగా చెప్పారు. "ఈ సంక్లిష్టమైన డెంగ్యూ కేసులో రికవరీ మరియు సానుకూల ఆరోగ్య ఫలితాలతో నేను చాలా సంతృప్తి చెందాను. మల్టీడిసిప్లినరీ మరియు హై-క్వాలిటీ హొలిస్టిక్ హెల్త్‌కేర్‌ను అందించడానికి మేము మా కేంద్రంలో అవిశ్రాంతముగా పని చేస్తాము మరియు ఈ సందర్భంలో విజయవంతమైన రికవరీ మా బృందం యొక్క అవిశ్రాంత ప్రయత్నాలకు ధృవీకరణ" అని లిఅంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రెన్ , మదీనాగూడ మెడికల్ డైరెక్టర్ మరియు సీనియర్ పీడియాట్రిషియన్, డా. పి. సందీప్ రెడ్డి అన్నారు. చికిత్స యొక్క విజయానికి నిపుణులైన ఇంటెన్సివిస్ట్‌లు, పీడియాట్రిక్ సర్జన్లు మరియు స్పెషలిస్ట్‌లతో కూడిన అంకితమైన బృందం యొక్క సహకార ప్రయత్నాలే కారణమని చెప్పవచ్చు, అంకుర హాస్పిటల్ ఫర్ విమెన్ అండ్ చిల్డ్రెన్ వద్ద వీరందరూ సమిష్టిగా పనిచేస్తున్నారు. ఆరేళ్ల చిన్నారి కోలుకోవడం వైద్య సంఘం యొక్క అచంచలమైన నిబద్ధతకు, సంక్లిష్ట వైద్య సవాళ్లను ఎదుర్కోవడంలో సహకార నైపుణ్యం యొక్క శక్తికి నిదర్శనంగా నిలుస్తుంది అని వారు ఈ సందర్భంగా అన్నారు. పాప తల్లిదండ్రులు అవిశ్రాంతంగా పాప కి వైద్య సేవలు అందించి ఆరోగ్యంగా తీర్చి దిద్దిన అంకుర హాస్పిటల్ డాక్టర్ల బృందం కు, వివిధ విభాగాలలో పని చేస్తున్న సిబ్బందికి, యాజమాన్యం కీ దన్యవాదాలు తెలిపారు.

# వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేసిన ప్రేమెందర్



**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

తలమాడుగు మండల కేంద్రంలో గురువారం సామాజిక కార్యకర్త బ్లూ భీమ్ యూత్ అధ్యక్షుడు ప్రేమెందర్ ఆధ్వర్యం లో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రేమెందర్ మాట్లాడుతూ చలి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని మానవ సేవే మాధవ సేవ మనిషికి మనిషే సహాయం చేయాలని ఆపదలో ఉన్న వారికి మన వంతుగా సహాయ సహకారాలు అందించాలని ముఖ్యంగా యువత చెడు అలవాట్లు దూరంగా ఉంటు సామాజిక సేవలో భాగము అవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో శేకర్ ప్రశాంత్ అశోక్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం





**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన ఘటన గుడిహత్నూర్ మండలంలో చోటుచేసుకుంది. గుడిహత్నూర్ మండలం దొంగ్రగావ్ గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో దోమకొండ సుధాకర్ అనే వ్యక్తి ఇల్లు పూర్తిగా దగ్దం అయ్యింది. ఒక్కసారిగా ఇంట్లో ఉన్న ఫ్రిజ్ లోంచి మంటలు మంటలు చెలరేగగా ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు బయటకు పరుగులు తీశారు. దీంతో ఒక్కసారిగా మంటలు పెద్దెత్తున ఎగసిపడడంతో ఇరుగుపొరుగున వాళ్లు మంటలు ఆర్పే ప్రయత్నం చేసినప్పటికీ ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇంట్లో ఉన్న సామాగ్రి బట్టలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. దాదాపు రూ.7 లక్షల పైగా ఆస్తి నష్టం జర్గినట్లు ఘటనాస్థలికి చేరుకున్న అధికారులు అంచనా వేశారు. కాగా ఈ ఘటనతో సుధాకర్ కుటుంబం కట్టు బట్టలతో వీధిన పడింది.

# ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఎస్సీ వర్గీకరణ వెంటనే చేపట్టాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ లంక వెంకటేశ్వర్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిన్న ఖమ్మం జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఈ సమావేశానికి లంకా వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఎస్సీలను ఏ బి సి డి వర్గీకరణను శీతాకాల పార్లమెంటు సమావేశాల్లోనే వర్గీకరణ చేయాలని ఈ మధ్యకాలంలో హైదరాబాదులో జరిగినటువంటి మీటింగ్ కి ప్రధాని నరేంద్ర మోడీ హాజరై మరల కమిటీ వేస్తామని చెప్పి పట్టించుకోవటం లేదన్నారు. మోడీ కి చిత్తశుద్ధి ఉంటే ఈ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. బిజెపి పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో వర్గీకరణ చేస్తానని మాట తప్పారన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చి రెండు సార్లు అధికారంలో ఉన్న ఎస్సీ వర్గీకరణ చేయకుండా మోసం చేసిన బిజెపి ఇప్పటికైనా వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తున్నాం. మా చిరుకాల ఆశయం వర్గీకరణ వెంటనే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిశాల వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు వెచ్చ వెంకటేశ్వర్లు ముదిగొండ మండల అధ్యక్షులు కొత్తపల్లి నరసింహ కూసుమంచి మండల అధ్యక్షులు చెరుకుపల్లి భద్రయ్య బోనకల్ ఇన్చార్జి గద్దల వేణు చింతకాని మండల అధ్యక్షులు మాతంగి శ్రీను ఉద్యోగస్తుల సంఘం నాయకులు గోమందుల వెంకటేశ్వర్లు ఆదే భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా ప్రభుత్వ ఉపాధ్యాయులు పని చేయాలి-జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**



ప్రతి విద్యార్థి కనీస విద్యా ప్రమాణాలు అందేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్ నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం ప్రాథమికోన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ చేశారు. 5 వ తరగతిని సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించారు. స్వయంగా కలెక్టర్ బోర్డుపై అక్షరాలు వ్రాసి విద్యార్థులచే చదివించారు. చదువులో వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి వారి విద్యా ప్రమాణాలు పెరిగేలా కృషి చేయాలన్నారు. పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నది అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ప్రయివేటు స్కూళ్ళకు సంబంధించి బస్సులు వస్తున్నది అడిగి ఉపాధ్యాయులు పాఠశాలలో నమోదులు పెరిగేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని నాణ్యమైన బోధన ఉంటుందని ఇంగ్లీష్ మీడియంలో బోధన చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న హెల్త్ సబ్ సెంటర్ పనుల పురోగతిని తనిఖీ చేశారు. మిగులు పనులు జనవరి మాసాంతం కల్లా పూర్తి చేసి, సబ్ సెంటర్ భవనాన్ని వినియోగంలోకి తేవాలన్నారు. అక్కడికి వచ్చిన ప్రజలతో హెల్త్ సబ్ సెంటర్ భవనం అందరికి అందుబాటులో ఉన్నది ఏఎన్ఎం గ్రామంలో ఉంటున్నది షుగర్ బీపీ లకు మందులు ఇస్తున్నది సేవలు ఎలా ఇస్తున్నది అడిగి తెలుసుకున్నారు. బీపీ షుగర్ లకు ఉచితంగా మందులు ఇస్తున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రగతిని తనిఖీ చేశారు. 30 ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు ఇప్పటికి 69 లక్షల మేర పూర్తయిన పనులకు చెల్లించినట్లు ఇండ్ల నిర్మాణం పూర్తికి సౌకర్యాల కల్పనకు సుమారు రూ.1.14 కోట్లు అవనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్ జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మజిల్లా వైద్యాధికారి డా. బి మాలతి పీఆర్ ఇఇ పాండురంగ విఠల్ నేలకొండపల్లి ఎంపిడిఓ జమలా రెడ్డి తహసీల్దార్ అనురాధ మండల విద్యాధికారి రాములు వైద్యాధికారి డా. గీత ప్రధానోపాధ్యాయులు రవికిరణ్ అధికారులు తదితరులు ఉన్నారు.

# ఎలక్ట్రికల్ సమస్యలపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి డివిజన్ లోగల నల్లగండ్ల సెక్షన్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ బస్తీలలో పలు చోట్ల నూతనంగా వేసిన సీసీ రోడ్లలో ఎలక్ట్రికల్ పోల్స్ ఇబ్బందికరంగా మారాయని వెంటనే తొలగించాలని కార్పొరేటర్ ఎలక్ట్రికల్ డీ.ఈ, ఏ.ఈ లకు ఆదేశించడం జరిగింది. గోపి నగర్, నెహ్రూనగర్, ఆదర్శ్ నగర్, ప్రశాంతి నగర్, బాపు నగర్ తదితర కాలనీలలో, బస్తిల్లో సిథిలావస్థకు చేరుకున్న కరెంటు పోల్స్ ను తొలగించి వాటి స్థానంలో నూతన కరెంట్ పోల్స్ ను ఏర్పాటు చేయాలని, కొన్ని చోట్ల ప్రమాదకరంగా ఇంటిపై నుండి వెళ్లిన విద్యుత్ వైర్లను తొలగించి ప్రత్యమమైన ఏర్పాటు చేయాలని, ప్రమాదకరంగా రోడ్డు పై ఉన్న ట్రాన్స్ఫార్మర్లను తీసి ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాలని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులకు వెల్లడించారు. అనంతరం కాలనీలలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులతో కలిసి కార్పొరేటర్ పర్యటించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డీఈ గోపాల్ కృష్ణ, ఏడీ రాంబాబు, ఏఈ వెంకట నారాయణ రెడ్డి, సబ్ ఇంజనీర్ కిషోర్, లైన్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, కొండల్ రెడ్డి, వార్డ్ మెంబర్ పర్వీన్ బేగం, గోపినగర్ బస్తీ ప్రెసిడెంట్ గోపాల్ యాదవ్, ఆదర్శ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, లక్ష్మి నాయుడు, దాసోజు శ్రీనివాస్, నెహ్రూ నగర్ బస్తీ ప్రెసిడెంట్ గఫర్, సత్యనారాయణ, పిల్లి యాదగిరి, అశోక్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, సుభాష్ రాథోడ్, ప్రభాకర్, మూర్తి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# బోథ్ రెవెన్యూ డివిజన్ ని ఇచ్చేది ఎవరు ? తెచ్చేది ఎవరు ?

**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

తరాలుగా అభివృద్ధి కి నోచుకోని బోథ్ నియోజకవర్గం ఈసారి ఎన్నికలలో ఎవరు గెలిచిన మన దశ దిశ తిరుగుతుందని అనుకున్నారు.. ఈసారి ఎన్నికలకు 3 నెలల ముందు రెవెన్యూ డివిజన్ ఉద్యమం ఉవ్వెతున్న సాగడం.. ప్రతి సామాన్యుడు కూడా దాంట్లో పాల్గొనడం.. ప్రజలలోకి వెళ్లిన ఉద్యమ సెగ అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని, అప్పటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి కూడా కదిలించింది. ఈ ప్రాంత వాసులు అనుకున్నట్లుగానే రేవంత్ రెడ్డి గారు స్వయంగా సభను బోథ్ లో నిర్వహించి తాము అధికారంలోకి రాగానే డిసెంబర్ 31 లోపు రెవెన్యూ డివిజన్ చేస్తానని హామీ ఇచ్చాడు, దాని మరునాడే ఇచ్చోడ లో జరిగిన సభలో ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా బోథ్ ని రెవెన్యూ డివిజన్ చేస్తానని హామీ ఇవ్వడం.. అట్లాగే ఎంపీ తన మేనిఫెస్టోలో కూడా బోథ్ ని రెవెన్యూ డివిజన్ ని చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.. ఈ ముగ్గురి ప్రతిపాదన విన్న ఈ ప్రాంత జనాలు ఎవరు గెలిచిన బోథ్ రెవెన్యూ డివిజన్ అవుతుందని ఆశపడ్డారు..ఆశ పడటంలో తప్పు లేదు.. ఎందుకంటే ఉద్యమించారు, నాయకులు నమ్మకాన్ని కలిపించారు... కానీ కర్ణుడి చావుకు కి వంద కారణాలు అన్నట్లు బోథ్ నియోజకవర్గ అభివృద్ధి కి అడ్డంకులు ఎన్నో.. ఇక్కడ గెలుపు ఓటముల అంచనాలు అన్ని ఒకలా ఉంటే.. అవి ఎవరు ఊహించని రీతిలో తారుమారు అయ్యాయి.. ఏదో జరగబోతుంది బోథ్ లో అద్భుతం అనుకున్న తరుణంలో మరేదో జరిగిపోయింది.. గెలిచిన నాయకుడు ఒక పార్టీ ఐతే ప్రభుత్వం ఏర్పాటు చేసింది ఇంకో పార్టీ. నియోజకవర్గంలో ఒక పార్టీ,రాష్టం లో ఇంకో పార్టీ,కేంద్రంలో మరొక పార్టీ, అసలు ఈ మూడింటిలో ఒకరికి ఇంకొకరికి ఏ మాత్రం పొంతన లేకుండా పోయింది.. రాష్ట్రం అంతా ఒక రకంగా ఉంటే బోథ్ ఇంకో రకంగా మారిపోయింది.. ప్రభుత్వం తమదే ఐనా గజేందర్ గెలవక పోవడం.. అనిల్ జాధవ్ గెలిచిన ప్రభుత్వం వారిది కాకపోవడం. అన్ని ఉన్న అల్లుడి నోట్లో శని అన్నట్లు బోథ్ నియోజకవర్గ పరిస్థితి మారిపోయింది. డిసెంబర్ 31 అంటే అందరూ నూతన సంవత్సర వేడుకల గురించి మాట్లాడుకుంటే బోథ్ బిడ్డలు 31 లోపు మన రెవెన్యూ డివిజన్ వస్తాదా లేదా ఎట్లా అని చర్చించుకుంటున్నారు..ముఖ్యమంత్రి ఈ మధ్య మన ఎమ్మెల్యే ఉన్న లేకపోయినా బీ ఫారం ఇచ్చిన వ్యక్తి చేతుల మీదనే అన్ని జరగలన్నాడు ఐతే ఆడే గజేందర్ వెళ్లి ఒప్పించి రెవెన్యూ డివిజన్ %+ూ% తీసుకొస్తారా! లేకఎమ్మెల్యేగా గెలిచిన అనిల్ జాధవ్ గారు తన బాధ్యత గా ఇచ్చిన మాట కోసం ఐనా అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రెవెన్యూ డివిజన్ తెస్తారా! లేక సోయం గారు ముఖ్యమంత్రి గారి తో ఉన్న సన్నిహిత్యంతో నైనా లేక ఎంపీ హోదాలో నైనా రెవెన్యూ డివిజన్ కోసం కృషి చేస్తారా!.. లేదా నిమ్మకు నీరెత్తినట్లు ఒకరు నేను ఓడిపోయా.. మరొకరు నా ప్రభుత్వం లేదు, ఇంకొకరు నాకు అసలు సంబంధం లేదన్నట్లు ఉంటారా రెవెన్యూ డివిజన్ కై ఎన్నో కలలు.. ఎన్నో ఆశలు, ఉద్యమం సాగిన తీరు అందరి మదిలో చిరస్మరనియం కానీ ఆ ఆశలకు రెక్కలు సృష్టిస్తారో లేక ఆ ఆశల గొంతు నొక్కుతారా చూద్దాం!.. లిఏదేమైనా నేటి ముఖ్యమంత్రి ని సొంత గడ్డ మీదా నాటి ముఖ్యమంత్రి ని పెద్ద సభ ముఖంగా ప్రకటన చెప్పించినపుడే బోథ్ ప్రజల సత్తా ఏందో తెలిసింది.. రెవెన్యూ డివిజన్ తెప్పించి సంబరాలకు సమరశంఖం పురించమంటారో లేక మరో ఉద్యమానికి తెర లేపమంటారో ఈ ముగ్గురు నాయకులు వారి కార్యకర్తల చేతిలోనే ఉంది...

# ఖమ్మంలో 24 న నెలనెలా వెన్నెల

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

అభ్యుదయ సాంస్కృతిక కదంబం నెలనెలా వెన్నెల కార్యక్రమం ఈనెల 24న ఖమ్మం నగరం భక్తరామదాసు కళాక్షేత్రంలో సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్నట్లు అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ అధ్యక్ష కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్రావు అన్నాబత్తుల సుబ్రహ్మణ్య కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వెలగ లేరు థియేటర్ ఆర్ట్స్ కళాకారుల నెట్ నాటిక ప్రదర్శన ఉంటుందన్నారు. ముఖ్య అతిథిగా ట్రాఫిక్ ఏసీపీ సాదుల సారంగపాణి ఆత్మీయ అతిథులుగా ఐద్వా రాష్ట్ర నాయకు రాలు బుగ్గవీటి సరళ ఖమ్మం మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ అఫ్రోజ్ సమీనా హాజరవుతారని పేర్కొన్నారు. కళాభిమానులు కళాకారులు నగర ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి-ఎంఈఓ ఎం నరసింహారెడ్డి



**చేర్యాల,డిసెంబర్ 21 అక్షిత ప్రతినిధి:**

బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాల్సిందిగా స్థానిక మండల ఎంఈఓ మొగుళ్ళ నరసింహారెడ్డి అన్నారు. గురువారం చేర్యాల మండలంలోని ఆకునూరు కాంప్లెక్స్ పరిధిలో బడి బయట పిల్లల సర్వే నిర్వహిస్తున్న సందర్భంగా, తాడూరు గ్రామంలో నిర్వహిస్తున్నటువంటి సర్వేను ఉద్దేశించి ఎంఈఓ మాట్లాడుతూ 6 నుండి 14 సంవత్సరాల పిల్లలు బడి బయట ఉన్నట్లయితే పాఠశాలలో నమోదు కావాల్సిందిగా కోరునైనది. అదే విధంగా విద్యార్థులకు విద్యా హక్కు చట్టం పైన అవగాహన కల్పిస్తూ బడి ఈడు పిల్లలు అందరు కూడా బడిలో ఉండాల్సిందని ఎంఈఓ మొగుళ్ల నరసింహారెడ్డి తెలియజేశారు. ఈ సర్వేలో ఆకునూరు కాంప్లెక్స్ సి ఆర్ పి జె. కనకరాజు పాల్గొనటం జరిగింది.

# శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న కొమ్మూరి అరుణ

**చేర్యాల,డిసెంబర్ 21 అక్షిత ప్రతినిధి:**

జనగాం కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సతీమణి, గురువారం కొమ్మూరి అరుణ కొమురవెల్లి మండల నాయకులతో కలిసి శ్రీ మల్లికార్జున స్వామివారిని దర్శనం చేసుకొని మొక్కులు చెల్లించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్,ఎంపీటీసీ లింగంపల్లి కనకరాజ్, నాయకులు సార్ల లింగం,ఎర్రుపల రాజు,ఉప్పల వంశీ కృష్ణ,గుండ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# హక్కుల పరిరక్షణకు పోరాటాలే శరణ్యం



ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల కోసం, మనుగడకోసం స్థానిక ప్రజల పోరాటాలు సాగుతున్న నేపథ్యంలో ఆందోళనకారులపై మానవ హక్కుల ఉద్యమకారులపై ప్రభుత్వాలు విరుచుకుని పడుతూనే వున్నాయి. ఇలా నిరంకుశంగా వ్యవహరించడంలో భారత ప్రభుత్వమూ తీసిపోలేదు. ప్రపంచ సంతోష సూచికలో 126వ (146 దేశాలకుగాను) స్థానంలోనూ, పత్రిక స్వేచ్ఛలో 161వ (180) స్థానంలోనూ, ప్రపంచ శాంతి సూచికలో 135వ (163) స్థానంలో, లింగ వివక్షతలో 135వ (146) స్థానంలో, ఆకలి సూచికలో 107వ (121) స్థానంలోనూ ఉన్నది.మార్కెట్‌పై ఆధిపత్యం కోసం జరిగిన రెండు ప్రపంచ యుద్ధాలు మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన రూపకల్పనకు దారితీశాయి. అందరికీ స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం, శాంతి, గౌరవం, రక్షణ కోసం ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం వజ్రోత్సవం జరుపు కుంటున్నది. అయినా ప్రపంచంలో ఏదో ఒక మూల ప్రతి రోజూ ఈ హక్కుల కోసం పోరాటాలు జరుగుతూనే ఉన్నాయి.బంగ్లాదేశ్‌లో సంవత్సర కాలంగా ప్రభుత్వ నిరంకుశత్వానికి, అప్రజాస్వామ్యానికి, పత్రికా స్వేచ్ఛను హరించడానికి, అవినీతికి, పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగాను%ొా%పారదర్శకమైన ఎన్నికల కోసం జరుగుతున్న సమ్మెలో పోరాటాలలో ముగ్గురు ఉద్యమకారులు, ఒక పోలీసు మరణించారు. ఐర్లాండ్‌లో దాదాపు దాని జనాభాలో ఒక శాతానికి సమానంగా తరలివచ్చిన శరణార్థులను బహిష్కరించడం గురించి, స్థానిక ప్రజలకు నివాసాల ఏర్పాటు గురించి ఏడాదిగా ఆందోళనలు జరుగుతున్నాయి. మరోపక్క ఆ శరణార్థుల ఆశ్రయాల కోసం కూడా ఆందోళనలు జరుగుతున్నాయి.గాజాపై ఇజ్రాయిల్ చేస్తున్న అమానవీయ దాడులకు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాప్తంగా అనేక చోట్ల నిరసన ప్రదర్శనలు జరిగాయి. స్వయంగా ఇజ్రాయిల్ ప్రజలే యుద్ధాన్ని ఆపాలి అంటూ తమ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పాలస్తీనా ప్రజలకు మద్దతు తెలిపారు. నెతన్యాహు ప్రభుత్వం ఈ ఆందోళనలు చేస్తున్న మహమ్మద్ బరాక్ లాంటి ఉద్యమకారులను అక్రమంగా నిర్బంధించింది. యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న పత్రికలను రద్దు చేసింది.ఇలా ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల కోసం, మనుగడ కోసం స్థానిక ప్రజల పోరాటాలు సాగుతున్న నేపథ్యంలో ఆందోళనకారులపై మానవ హక్కుల ఉద్యమకారులపై ప్రభుత్వాలు విరుచుకుని పడుతూనే వున్నాయి. ఇలా నిరంకుశంగా వ్యవహరించడంలో భారత ప్రభుత్వమూ తీసిపోలేదు. ప్రపంచ సంతోష సూచికలో 126వ (146 దేశాలకుగాను) స్థానంలోనూ, పత్రిక స్వేచ్ఛలో 161వ (180) స్థానంలోనూ, ప్రపంచ శాంతి సూచికలో 135వ (163) స్థానంలో, లింగ వివక్షతలో 135వ (146) స్థానంలో, ఆకలి సూచికలో 107వ (121) స్థానంలోనూ ఉన్నది.స్వీడన్‌కు చెందిన వీ-డెమ్ సంస్థ సర్వే భారతదేశాన్ని ఎన్నికల నిరంకుశత్వం గల రాజ్యంగా వర్గీకరించింది. ఎందుకంటే ప్రజాస్వామ్యంపై అనేక కోణాల నుండి ఆంక్షలు విధించబడుతున్నాయి. కొన్ని ప్రజా సమూహాలకు వాక్ స్వాతంత్ర్యం కరువవుతున్నది. మత రాజకీయాలు, కుల రాజకీయాలు పెరుగుతున్నాయి. భిన్నాభిప్రాయంపై దాడులు జరుగుతున్నాయి.జాతీయ హింస వ్యతిరేక ప్రచార సంస్థ (ఎన్‌సిఎటి) 2020 జూన్ 29లో ఇచ్చిన రిపోర్ట్ ప్రకారం 2019లో రోజుకు ఐదుగురు చొప్పున 1731 పోలీస్ కస్టడీ మరణాలు సంభవించాయి. వీరంతా దుర్బలమైన వారు, దళితులు, ముస్లింలు మరియు ఆదివాసీలు. సిఎఎ, ఎన్ఆర్‌సి కి వ్యతిరేకంగా జరిగిన ఉద్యమ సందర్భంలో 2020లో జాతీయ క్రైమ్ రిపోర్ట్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) ప్రకారం మతపరమైన అల్లర్లలో 62 మంది చనిపోయారు. ఈ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులపై ఉప చట్టంతో దేశద్రోహం కేసులు పెట్టడం, వారి నివాస ప్రాంతాలను, దుకాణాలను, ఆస్థులను బుల్డోజర్లతో ధ్వంసం చేయడం చూశాం. 2023 మే 3న మణిపూర్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘర్షణల్లో 175 మంది మరణించారు. 118 మంది గాయపడ్డారు. ఈ మారణకాండలో మైనారిటీ జాతికి చెందిన మహిళలను నగంగా ఊరేగించి, బలాత్కరించి, హత్యచేశారు. 2002లో గుజరాత్‌లో జరిగిన అల్లర్లలో అధికారిక లెక్కల ప్రకారం 1044 మంది (790 మంది ముస్లింలు, 254 మంది హిందువులు) చనిపోయారు. ఈ మారణకాండలో మానవ హక్కులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా ఉద్యమించినందుకుగాను తీస్తా సెతల్వాద్ కేసులు, నిర్బంధాలు ఎదుర్కొంటున్నారు.గిరిజనుల రక్షణ, సంక్షేమం, అభివృద్ధి కోసం గళమెత్తిన స్టాన్‌స్వామినీ అక్రమ కేసులతో ప్రభుత్వం నిర్బంధించి%ొా% జైల్లోనే ఆయన మరణానికి కారణమైంది. కులాంతర వివాహాలను ప్రోత్సహించిన ఉద్యమకారుడు గోవింద్ పన్సారే, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం చేసిన నరేంద్ర దభోల్కర్, కుల వ్యవస్థను ధిక్కరించిన గౌరీ లంకేష్‌లు నిర్దాక్షిణ్యంగా కాల్చబడ్డారు. హత్రాస్ కేసులో నిజానిజాలు బయటకు తేవడానికి ప్రయత్నించిన పాత్రికేయుడు సిద్ధిఖ్ కప్పన్‌పై యు.పి ప్రభుత్వం రాజద్రోహం కేసు పెట్టడం తో రెండేళ్లు జైలు శిక్ష అనుభవించాల్సి వచ్చింది. డిజిటల్ మీడియా సంస్థ న్యూస్‌క్లిక్ పై దాడి, దాని వ్యవస్థాపక సంపాదకులు ప్రబీర్ పురకాయస్థ అరెస్టు, ఇలా అనేక నిర్బంధాల ఉదాహరణలు చూడవచ్చు.ఈ విధంగా భారతదేశంలోనే కాదు. ప్రపంచ వ్యాప్తంగా మానవ హక్కుల కోసం పోరాడుతున్న ఉద్యమకారులపై నిర్బంధాలను ప్రయోగించడంలో రాజ్యం ఎప్పుడూ సిద్ధంగా ఉంటున్నది. పోరాటం జరుగుతున్న ప్రాంతాలను చీకటి మయం, చేస్తూ ప్రపంచానికి ఏమీ తెలియకుండా దూరం చేసి, ఇంటర్నెట్లు, విద్యుత్తు ఆపివేసి, మీడియాని నియంత్రించి, అన్ని రకాల నిర్బంధాలను ప్రయోగిస్తున్నది.

# కరోనా కలవరం




మనిషితో దాగుడుమూతలు ఆడుతున్న కరోనా మరోసారి కలకలం సృష్టిస్తున్నది. రాష్ట్రంలో నిన్న ఒక్కరోజే నాలుగు కరోనా కేసులు నమోదయ్యాయి. చాలాకాలం తర్వాత మళ్లీ కరోనా బులెటిన్ విడుదల చేయడం గమనార్హం. దేశంలో ఈసరికే ఐదుగురు కరోనా సోకి మరణించినట్టు వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో సహజంగానే ఇది ఆందోళన కలిగిస్తున్నది. ప్రస్తుతం జేఎన్-1 అనే కొత్తరకం కరోనా వైరస్ విజృంభిస్తున్నట్టు తెలుస్తున్నది. అమెరికా, చైనాలో దీనివల్ల కరోనా కేసులు పెరుగుతున్నాయి. ఇప్పుడు భారత్‌లో జేఎన్-1 కేసులు నమోదు కావడం కలవరపరిచే చర్యగానే భావించాలి.డిసెంబర్ 8న ఈ వైరస్ మొదటిసారిగా కేరళలో బయటపడింది. అక్కడ ఈసరికే కేసుల సంఖ్య వేగంగా రెండు వేల వైపు పరుగులు తీస్తున్నది. ముగ్గురు లేదా నలుగురు మరణించినట్టు వార్తలు వెలువడ్డాయి. కర్ణాటకలో, యూపీలో ఒక్కొక్కరు మరణించడం రెండు విషయాలను తెలియజేస్తున్నది. ఒకటి వైరస్ వేగంగా దేశంలోని నలుమూలలకు పాకుతుండటం, రెండు వైరస్ వల్ల ప్రాణాలు పోతుండటం. శీతాకాలం కావడం వల్ల శ్వాసకోశ సంబంధ ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయి. కరోనాపై కఠినమైన నిఘా అమలుచేయాలని, పరీక్షలను పెంచాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది. తీవ్రతను అర్థం చేసుకున్న కేంద్రం రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. తెలంగాణ ప్రభుత్వం ఆ మేరకు స్పందించి ప్రజలకు హెచ్చరికలు జారీచేసి దవాఖానల్లో ఐసోలేషన్ బెడ్లు కూడా సిద్ధం చేయించింది. మాస్కులు ధరించడం, భౌతిక దూరం, చేతుల శుభ్రత వంటివి పాటించాలని, జ్వరం, జలుబు, దగ్గు వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యపరీక్షలు చేయించుకోవాలని మార్గదర్శకాలు జారీచేసింది.గతంలో దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు తమ కుటుంబ సభ్యులను, సన్నిహితులను కోల్పోయి ఉంటాయి. అయినా ఇటీవలి కాలంలో ప్రజల్లో కరోనా భయం క్రమంగా తగ్గుతూ వచ్చింది. కరోనా కల్లోలం నుంచి తేరుకొని ప్రపంచం ఇప్పుడిప్పుడే కుదుటపడుతున్నది. కరోనా అంటే ఒకరకమైన అలసత్వం, విసుగూ రెండూ వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి తరుణంలో కొవిడ్ కొత్త అవతారాలు ఎత్తుతూ వ్యాపిస్తుండటం, స్వల్పసంఖ్యలో అయినా మరణాలకు కారణమవుతుండటం తేలికగా తీసుకునే విషయమైతే కాదని ప్రజలు గుర్తించాలి. కరోనా ముందు, కరోనా తర్వాత అనే కాల విభజనను గుర్తుంచుకోవాలని నొక్కిచెప్పాల్సిన అవసరం లేదు. సంపన్న, బీద దేశాలనే తేడా లేకుండా లక్షల సంఖ్యలో ప్రజలు మరణించడం, కొన్ని దేశాల ఆర్థికవ్యవస్థలు అతలాకుతలమై కుప్పకూలిపోవడం మనం చూశాం. ఇప్పటివరకు మొత్తం మరణాల సంఖ్య 70 లక్షలకు చేరుకున్నదన్న సంగతి మరిచిపోరాదు. ముప్పు చాలావరకు తగ్గినప్పటికీ పూర్తిగా పోలేదని ప్రస్తుత పరిణామాలు సూచిస్తున్నాయి. ప్రస్తుత కరోనా రకం మహమ్మారి స్థాయికి విస్తరించనప్పటికీ జాగ్రత్తలు తప్పనిసరి. కరోనా చికిత్స శ్రమదమాదులతో కూడుకున్నది కనుక చికిత్స కన్నా నివారణే మేలన్న సూక్తి అందరికీ శిరోధార్యం.

# అపాచీకి మరో హైదరాబాద్ బాడీ

## ఇక్కడి ప్లాంట్ నుంచి ఏహెచ్-64 హెలికాప్టర్ల తయారీకి 250వ ఫ్యూజ్‌లేజ్ డెలివరీ

హైదరాబాద్,

హైదరాబాద్‌లోని తమ ఉత్పాదక కేంద్రం నుంచి ఏహెచ్-64 అపాచీ అటాక్ హెలికాప్టర్ కోసం మరో ఫ్యూజ్‌లేజ్‌ను పంపినట్టు టాటా-బోయింగ్ ఏరోస్పేస్ లిమిటెడ్ (టీబీఏఎల్) తెలిపింది. ఇది ఇక్కడి నుంచి డెలివరీ అయిన 250వ హెలికాప్టర్ బాడీ కావడం గమనార్హం. టీబీఏఎల్ తయారు చేస్తున్న ఫ్యూజ్‌లేజ్‌లకు అమెరికా సైన్యంసహా ప్రపంచవ్యాప్తంగా కస్టమర్లున్నారు.భారత సైన్యం పొందుతున్న అపాచీ హెలికాప్టర్లకూ వీటినే



వాడుతున్నారు. కాగా, ఈ ఫ్యూజ్‌లేజ్‌లు అమెరికాలోని అరిజోనాలోగల బోయింగ్ మెసా ప్లాంట్‌కు సరఫరా అవుతున్నాయి. ఇక్కడే బోయింగ్ తయారుచేసే ఏహెచ్-64 అపాచీ అటాక్ హెలికాప్టర్లు తుది రూపును సంతరించుకుంటాయి. ఇంజిన్‌సహా అన్ని భాగాలను హైదరాబాద్ ప్లాంట్‌లో టీబీఏఎల్ తయారు చేసిన ఫ్యూజ్‌లేజ్‌లో అమర్చుతారు.బోయింగ్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ (టీఏఎస్ఎల్) కలిసి ఏర్పాటుచేసిన జాయింట్ వెంచరే ఈ టీబీఏఎల్. ఆదిభట్లలో 14వేల చదరపు అడుగుల్లో టీబీఏఎల్ ప్లాంట్ ఉండగా, ఇక్కడ 900లకుపైగా ఇంజినీర్లు, టెక్నీషియన్స్ పనిచేస్తున్నారు. అధునాతన కటింగ్-ఎడ్జ్ రోబోటిక్స్, ఆటోమేషన్, అడ్వాన్స్‌డ్ ఏరోస్పేస్ సాంకేతికతలను తయారీలో వినియోగిస్తున్నారు. అందుకే అపాచీ ఫ్యూజ్‌లేజ్ సరఫరాలో ఈ ప్లాంట్ కీలకంగా మారింది.నిజానికి అపాచీ ఏరోస్ట్రక్చర్ అసెంబ్లీల్లో వినియోగించే 90 శాతానికిపైగా విడిభాగాలు భారత్‌లో తయారైనవే అవడం విశేషం. దేశంలోని 100కుపైగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థలు వీటిని ఉత్పత్తి చేస్తున్నాయి. ప్రపంచంలోనే అత్యంత అధునాతన, ఏమాత్రం గురి తప్పకుండా దాడులు చేసే హెలికాప్టర్లలో ఏహెచ్-64 అపాచీ హెలికాప్టర్ కూడా ఒకటి. అందుకే అగ్ర దేశాల నుంచి చిన్న దేశాల వరకు తమ రక్షణ వ్యవస్థలో వీటికి ప్రధాన స్థానాన్ని ఇస్తున్నాయి. ఇందులోని రకరకాల తుపాకులు, క్షిపణులు ఆకాశ, భూ లక్ష్యాలను సమర్థవంతంగా చేధించగలవు.

# ఎంబసీ రీట్‌కు బ్లాక్‌స్టోన్ బైబై

## మొత్తం 23.5 శాతం వాటా అమ్మకం

## డీల్ విలువ రూ.7,100 కోట్లు

న్యూఢిల్లీ, దేశీయ తొలి రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (రీట్) ఎంబసీ ఆఫీస్ పార్క్స్ రీట్‌కు గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ బ్లాక్‌స్టోన్ గుడ్‌బై చెప్పింది. స్టాక్ ఎక్స్ఛేంజీల్లో బ్లాక్ డీల్ ద్వారా ఎంబసీ రీట్‌లో తమకున్న మొత్తం 23.5 శాతం వాటాను దాదాపు రూ.7,100 కోట్లకు బ్లాక్‌స్టోన్ అమ్మేసినట్టు చెప్తున్నారు. ఒక్కో షేర్‌ను రూ.316 చొప్పున విక్రయించినట్టు సమాచారం.

ఈ లావాదేవీలో క్యాపిటల్ గ్రూప్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ ఎంఎఫ్, ఎస్బీఐ మ్యూచువల్ ఫండ్ సహా దేశ, విదేశీ మదుపరులు పాల్గొని వాటాలు కొన్నారు. గ్లోబల్ ఫండ్ బ్లాక్‌స్టోన్, బెంగళూరుకు చెందిన రియల్టీ సంస్థ ఎంబసీ గ్రూప్ కలిసి ఎంబసీ ఆఫీస్ పార్క్స్ రీట్‌ను తీసుకొచ్చాయి. 2019లో ఇది దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ఎక్కింది. ఐపీవో ద్వారా సుమారు రూ.5,000 కోట్లను సమీకరించారు. కాగా, గత ఏడాది ఎంబసీ ఆఫీస్ పార్క్స్ రీట్‌లో షేర్లను అమ్మి దాదాపు రూ.2,650 కోట్లను బ్లాక్‌స్టోన్ అందుకున్నది. దీంతో బ్లాక్‌స్టోన్ వాటా 32 శాతం నుంచి 24 శాతానికి దిగొచ్చింది.ఇదిలావుంటే బెంగళూరు, ముంబై, పుణె, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లలో పలు ఆఫీస్ పార్కులు, సిటీసెంటర్ ఆఫీస్ బిల్డింగులు ఎంబసీ రీట్‌కున్నాయి. 45.3 మిలియన్ చదరపు అడుగుల్లో ఇవి విస్తరించి ఉన్నాయి. వీటిలో కొన్ని ఎంబసీ రీట్‌కు సొంతమైతే, మరికొన్నింటిని లీజు ప్రాతిపదికన నిర్వహిస్తున్నారు. ఇక బ్లాక్‌స్టోన్‌కు దేశంలో రెండు ఆఫీస్ రీట్‌లున్నాయి. ఇప్పటికే మైండ్‌స్పేస్ రీట్‌కు గుడ్‌బై చెప్పిన బ్లాక్‌స్టోన్.. తాజాగా ఎంబసీ రీట్‌కూ టాటా చెప్పేసింది. అయితే రిటైల్ అసెట్స్ ఆధారిత రీట్ నెక్సస్ సెలెక్ట్ ట్రస్ట్‌కు బ్లాక్‌స్టోన్ స్పాన్సర్‌గా ఉన్నది. ఈ ఏడాదే ఇది లిస్టింగైంది.




# మళ్లీ 63 వేల పైకి పసిడి



న్యూఢిల్లీ,

బంగారం ధరలు మళ్లీ భగ్గుమన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో అతి విలువైన లోహాలకు డిమాండ్ అధికంగా ఉండటంతో దేశీయంగా ధరలు పెరిగాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం పసిడి ధర రూ.300 పెరిగి రూ.63 వేల పైన ముగిసింది. మార్కెట్ ముగిసే సమయానికి ధర రూ.63,100గా ఉన్నది. అంతక్రితం రోజు ధర రూ.62,800గా నమోదైంది. పసిడితోపాటు వెండి ఏకంగా రూ.800 ఎగబాకి రూ.78,500 పలికింది. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,040 డాలర్లు పలుకగా, వెండి 24.07 డాలర్ల వద్ద కొనసాగుతున్నదని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీ వర్గాలు వెల్లడించాయి.

# వరంగల్‌లో కార్స్24

హైదరాబాద్,

యూస్డ్ కార్ల విక్రయ సంస్థ కార్స్24..తెలంగాణలో తన వ్యాపార విస్తరణలో భాగంగా తాజాగా వరంగల్‌లో అడుగుపెట్టింది. యూవిన్ అటోస్‌తో కలిసి ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌లో అన్ని రకాల సెకండ్ హ్యాండ్ కార్లు లభించనున్నాయని తెలిపింది. మరింత సులభంగా సెకండ్ హ్యాండ్ కార్లను కొనుగోలు చేసే విధంగా కస్టమర్లకు సేవలు అందిస్తున్నట్టు కార్స్24 కో-ఫౌండర్ గజేంద్ర జంగడి తెలిపారు.

CARS24

# ఎగిసిపడిన మార్కెట్

## రికార్డుస్థాయి నుంచి సెన్సెక్స్ 1,600 పాయింట్ల క్రాష్ చివరకు 930 పాయింట్లు పతనం అన్ని షేర్లూ డౌన్



ముంబై,

కొద్ది రోజులుగా జరిగిన భారీ ర్యాలీలో ఆర్జించిన లాభాల్ని నగదుగా మార్చుకునేందుకు ఒక్కసారిగా ఇన్వెస్టర్లు ఎగబడటంతో బుధవారం మార్కెట్ హఠాత్ పతనాన్ని చవిచూసింది. ట్రేడింగ్ ప్రారంభంలో భారీగా పెరిగిన స్టాక్ సూచీలు మధ్యాహ్న సెషన్ తర్వాత వెనుకంజవేసి, చివరిగంటలో నిలువునా పడిపోయాయి. తొలుత 500 పాయింట్ల మేర పెరిగి 71,913 పాయింట్ల వరకూ పెరిగి సరికొత్త రికార్డు సృష్టించిన బీఎస్ఈ సెన్సెక్స్ చివరకు 930 పాయింట్లు నష్టపోయి 70,506 పాయింట్ల వద్ద ముగిసింది.ఇంట్రాడే గరిష్ఠం నుంచి ఒకదశలో 1,600 పాయింట్లకుపైగా కోల్పోయి 70,302 పాయింట్ల కనిష్ఠస్థాయిని సైతం చూసింది. ఇదేబాటలో ఎన్ఎస్ఈ నిఫ్టీ 21,593 పాయింట్ల రికార్డుస్థాయికి పెరిగిన అనంతరం నిలువునా 21,083 పాయింట్ల కనిష్ఠస్థాయికి పడిపోయింది. చివరకు 303 పాయింట్ల భారీ నష్టంతో 21,150 పాయింట్ల వద్ద క్లోజయ్యింది. 'ప్రపంచ సూచీల ట్రెండ్ పాజిటివ్‌గా ఉన్నప్పటికీ, దేశీయ మార్కెట్లో హఠాత్తుగా అమ్మకాలు వెల్లువెత్తాయి.ఇటీవలి భారీ ర్యాలీ ఫలితంగా మిడ్, స్మాల్ క్యాప్ షేర్ల విలువలు భారీగా పెరగడం లాభాల స్వీకరణకు దారితీయడమే తాజా పతనానికి ప్రధాన కారణం. అంతర్జాతీయంగా క్రూడ్ ధరలు పెరగడమూ లాభాల స్వీకరణకు పురికొల్పింది' అని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ వివరించారు. బుధవారం విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) రూ.1,332 కోట్ల నికర విక్రయాలు జరపగా, దేశీయ ఫండ్స్ భారీగా రూ. 4,754 కోట్లు పెట్టుబడి చేశాయి.

### కరెక్షన్ ఎంతవరకూ?

నవంబర్ చివరివారం నుంచి జరిగిన నాన్-స్టాప్ ర్యాలీ తర్వాత కరెక్షన్ అనివార్యమేనని విశ్లేషకులు తెలిపారు. అయితే భారీగా క్షీణించినందున స్వల్పకాలిక టెక్నికల్ ట్రెండ్ నెగిటివ్‌గా మారిందని అన్నారు. ఏడు వారాలపాటు లాభాలు ఆర్జించిన నిఫ్టీ ఇండెక్స్‌కు ఇది తొలి పెద్ద పతనమని, దీంతో తదుపరి రోజుల్లో మరికొంత తగ్గే అవకాశం ఉన్నదని రెలిగేర్ బ్రోకింగ్ టెక్నికల్ అనలిస్ట్ అజిత్ మిశ్రా చెప్పారు. అయితే నిఫ్టీ అప్‌ట్రెండ్ ముగిసిపోయిందన్న నిర్ధారణకు అప్పుడే రాలేమని, 20 డీఎంఏ రేఖ కదులుతున్న 20,700 స్థాయిని కోల్పోతేనే కొద్దివారాల అప్‌ట్రెండ్ అంతమవుతుందని మిశ్రా వివరించారు. కానీ మిడ్, స్మాల్ క్యాప్స్‌లో అమ్మకాల ఒత్తిడి అధికంగా ఉంటుందని హెచ్చరించారు.

### టాటా స్టీల్ టాప్ లూజర్

టాటా స్టీల్ 4.21 శాతం పతనమయ్యింది. ఎన్టీపీసీ, టాటా మోటార్స్, హెచ్‌సీఎల్ టెక్, మహీంద్రా అండ్ మహీంద్రా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పవర్‌గ్రిడ్, టెక్ మహీంద్రా, లార్సన్ అండ్ టుబ్రో, జేఎస్‌డబ్ల్యూ స్టీల్‌లు 3-4 శాతం మధ్య నష్టపోయాయి. సెన్సెక్స్ ప్యాక్ లో ఒక్క హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మాత్ర మే గ్రీన్‌లో ముగిసింది. వివిధ రంగాల సూచీల్లో అన్నింటికంటే అధికంగా యుటిలిటీస్ ఇండెక్స్ 4.65 శాతం తగ్గగా, టెలికమ్యూనికేషన్స్ ఇండెక్స్ 4.36 శాతం, పవర్ ఇండెక్స్ 4.33 శాతం, సర్వీసుల సూచి 4.20 శాతం చొప్పున పతనమయ్యాయి. మెటల్ సూచి 3.57 శాతం, కమోడిటీస్ సూచి 3.51 శాతం, ఇండస్ట్రియల్స్ 2.85 శాతం, క్యాపిటల్ గూడ్స్ 2.83 శాతం, కన్జూమర్ డిస్క్రీషనరీ ఇండెక్స్ 2.55 శాతం మేర తగ్గాయి.

### ఒక్క రోజులోనే రూ.8.91 లక్షల కోట్ల సంపద ఆవిరి

తాజా మార్కెట్ పతనంతో ఈక్విటీ ఇన్వెస్టర్లు ఒక్కరోజులోనే రూ.8.91 లక్షల కోట్ల సంపదను నష్టపోయారు. బీఎస్ఈలో లిస్టయిన మొత్తం కంపెనీల మార్కెట్ విలువ రూ.8,91,729 కోట్ల మేర తగ్గి రూ.3,50,19,999 కోట్లకు పడిపోయింది. కొద్ది రోజులుగా కొత్త రికార్డులు సృష్టిస్తున్న మార్కెట్ టెక్నికల్‌గా ఓవర్‌బాట్ జోన్‌లో పడిపోయిందని, ఇటువంటి సందర్భాల్లో భారీ లాభాల స్వీకరణ జరగడం సహజమేనని మెహతా ఈక్విటీస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రశాంత్ తాప్సి చెప్పారు. అన్ని రంగాల షేర్లు అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయని, ప్రత్యేకించి మిడ్, స్మాల్‌క్యాప్స్ నిలువునా పతనమయ్యాయని వివరించారు.

# మీ హోం లోన్‌తో రూ.61 వేల పన్ను ఆదా చేయడం ఎలా..?!

హైదరాబాద్‌లోని ఓ ప్రభుత్వ బ్యాంకు శాఖ మేనేజర్‌గా పని చేస్తున్న సత్య ప్రకాశ్.. తక్కువ ఆదాయ పన్ను చెల్లిస్తుంటారు. దీనికి కారణం అతని వేతన చెల్లింపులు టాక్స్ ఫ్రెండ్లీగా ఉండటమే. బ్యాంకు మేనేజర్‌గా ఇంటి రుణం, బ్యాంకు యాజమాన్యం నుంచి ఎన్పీఎస్ బెనిఫిట్ కల్పించడం తదితర అంశాలతో సత్యప్రకాశ్ చెల్లిస్తున్న ఆదాయం తక్కువగా ఉంటుంది. సదరు బ్యాంకు యాజమాన్యం ఇతర సిబ్బందితోపాటు సత్య ప్రకాశ్‌కు కూడా రిటైర్మెంట్ బెనిఫిట్‌గా 'ఎన్పీఎస్' ఆఫర్ చేసింది. దీనికి తోడు సత్య ప్రకాశ్ సొంతంగా ఏటా రూ.50 వేలు %--%ఎన్పీఎస్' లో మదుపు చేస్తున్నారు. ఆదాయం పన్ను చట్టంలోని 80సీసీడీ (2) సెక్షన్ ప్రకారం బేసిక్ వేతనంలో పది శాతం ఎన్పీఎస్'లో మదుపు చేస్తే టాక్స్ ఫ్రీ లభిస్తుంది. ఒకవేళ ప్రతి నెలా రూ.5,389 (బేసిక్ వేతనంలో పదిశాతం) ఎన్పీఎస్'లో జమ చేస్తే సత్య ప్రకాశ్ చెల్లించాల్సిన పన్ను దాదాపు రూ.13,500 తగ్గుతుంది.

బ్యాంకు ఉద్యోగిగా సత్య ప్రకాశ్ ఆకర్షణీయ రాయితీలతో ఇంటి రుణం తీసుకున్నారు. సొంతిల్లు కొనుగోలు చేయడానికి 20 ఏండ్ల టెన్యూర్‌తో ఏడు శాతం వడ్డీపై రూ.25 లక్షలు ఇంటి రుణం తీసుకున్నారు. దీని ప్రకారం ఈఎంఐ రూ.20 వేలు, ప్రతిఏటా చెల్లించే వార్షిక వడ్డీ సుమారు రూ.1.5 లక్షలు ఉంటుంది. దీంతో దాదాపు రూ.31 వేల పన్ను తగ్గుతుంది.ప్రభుత్వ రంగ బ్యాంకులో పని చేస్తున్నందున సత్య ప్రకాశ్.. టాక్స్ ఫ్రీ అలవెన్స్‌లు కూడా పొందే అవకాశాలు ఉన్నాయి. మెడికల్ అలవెన్స్ లేదా బుక్స్ %--% దినపత్రికల బిల్లులతో పన్ను ఆదా అవుతుంది. ఈ రూపంలో రూ.9,500 పన్ను తగ్గుతుంది. తన భార్యా పిల్లలతోపాటు తల్లిదండ్రులకు హెల్త్ ఇన్సూరెన్స్ తీసుకుంటారు. ఆ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం రూ.25 వేలు ఉంటే.. పన్ను రూ.5,200 తగ్గుతుంది. ఇంకా జీవిత బీమా పాలసీలతో మరి కొంత పన్ను ఆదా అవుతుంది.సత్య ప్రకాశ్ వార్షిక వేతనం రూ.6,46,580, కరవు భత్యం రూ.2,86,092, స్పెషల్ అలవెన్స్ 1,52,976, కన్వీనెన్స్ అలవెన్స్ రూ.48 వేలు, మెడికల్ అలవెన్స్ రూ.10,500, న్యూస్ పేపర్లు, పుస్తకాల అలవెన్స్ రూ.6,000, మీల్ కూపన్స్ రూ.4,200, టెలిఫోన్ బిల్లు రీయింబర్స్ మెంట్ రూ.3,600, ఎల్టీఏ రూ.40 వేలు, ఎన్పీఎస్'లో బ్యాంకు యాజమాన్యం భాగస్వామ్యం రూ.85,252, సత్య ప్రకాశ్ సొంతంగా రూ.50 వేలు (పది శాతం వరకూ పన్ను మినహాయింపు), ఇతర మార్గాల్లో ఆదాయం రూ.25,500 కలిపి మొత్తం రూ.12,52,300. మొత్తం రూ.12,52,300 ఆదాయంలో ప్రతి ఏటా ఎన్పీఎస్ (ఆదాయం పన్ను చట్టంలోని 80సీసీడీ (2)) కింద రూ.96 వేలు, జీవీ బీమా రూ.60 వేలు, ఎన్పీఎస్ (ఆదాయం పన్ను చట్టంలోని 80సీసీడీ (1బీ) కింద రూ.50 వేలు కలుపుకుంటే మొత్తం రూ.2,06,000పై పన్ను ఆదా అవుతుంది. వీటితోపాటు ఇంటి రుణంపై వడ్డీ చెల్లింపులు రూ.1.50 లక్షలు, వైద్య ఆరోగ్య బీమా కింద రూ.25 వేలు కలుపుకుంటే రూ.1.75 లక్షలు పన్ను మినహాయింపు పొందొచ్చు. దీని ప్రకారం ప్రతి ఏటా రూ.85,020 పన్ను చెల్లించాల్సి ఉండగా, రూ.61,603 పన్ను ఆదా అవుతుంది.



## నీటిని ఇక తినొచ్చు..ఆకట్టుకుంటున్న రెయిన్ డ్రాప్ కేక్..!





టోక్యో :

నీరు లేకుండా ప్రాణికోటి నిలువలేదు. అయితే ఇక నీటిని తాగడంతో పాటు తినడం కూడా కండ్లకు కట్టనుంది. జపనీస్ డెజర్ట్ ఈ అసాధారణ, సంప్రదాయేతర ఆవిష్కరణకు వేదిక కానుంది. శాస్త్ర, సాంకేతిక రంగాలే కాకుండా నోరూరించే వినూత్న రుచులకూ జపనీయులు అబ్బురపరిచే ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నారు. నీటి చుక్క తరహాలో ఉండే రెయిన్‌డ్రాప్ కేక్‌ను జపనీయులు తయారుచేస్తున్నారు.రెయిన్‌డ్రాప్ షేప్‌లో ఈ కేక్ కనిపిస్తూ నోరూరిస్తుంది. అయితే నీటితో నిండిఉండే ఈ వినూత్న కేక్ ప్రస్తుతం నెట్టింట హాట్ డిబేట్‌కు కేంద్ర బిందువైంది. ఈ రెయిన్‌డ్రాప్ కేక్‌కు జపాన్ చెఫ్‌లు వినూత్న క్రియేటివ్ టచ్ ఇస్తున్నారు. జపాన్ భాషలో మిజు షింజెన్ మోచిగా పిలిచే ది వాటర్ కేక్‌ను దక్షిణ జపనీస్ ఆల్ప్స్‌లోని కైకోమా పర్వతం నుండి సేకరించిన నీటితో తయారు చేస్తారు.ఆల్ప్స్ నుండి వచ్చే నీరు సహజంగా అద్భుత రుచి కలిగిఉంటుందని చెబుతారు. ఈ కేక్‌లో వాడే కీలక పదార్థం జున్నును నీటితో మిక్స్ చేస్తారు. రోస్టెడ్ సోయాబీన్ ఫ్లోర్, షుగరీ సిరప్‌తో కలిపి రెయిన్‌డ్రాప్ కేక్‌ను సర్వ్ చేస్తారు. గ్లూటెన్ ఫ్రీ, లో క్యాలరీ డైట్‌ను జపాన్‌లో అధికంగా ఇష్టపడటంతో ఈ కేక్‌కు క్రేజీ డిమాండ్ నెలకొంది.

## బెల్లం, ముడి పసుపుతో ఆరోగ్య ప్రయోజనాలు

న్యూఢిల్లీ :

**రోజూ ఉదయాన్ని మనం ఎలా ఆరంభిస్తాం..ఆహారంగా ఏం తీసుకుంటామనే దానిపై ఆ రోజు మనం ఎంత ఉత్సాహంగా, హుషారుగా ఉంటామనేది ఆధారపడిఉంటుంది. అందుకే ప్రతిరోజూ ఉదయాన్నే ఆరోగ్యకర ఆహారం తీసుకోవాలని పోషకాహార నిపుణులు చెబుతుంటారు. కొందరు కాఫీ కప్పు, ఛాయ్‌తో రోజును ప్రారంభిస్తుండగా మరికొందరు డీటాక్స్ డ్రింక్‌తో తమ రోజును ప్రారంభిస్తారు. ఇలాంటి ఆరోగ్యకర ప్రత్యామ్నాయం ఉదయాన్నేబెల్లంతో పసుపును తీసుకోవాలని సూచిస్తున్నారు.వింటర్‌లో ముఖ్యంగా ఈ డైట్ ఆరోగ్యానికి మేలు చేస్తుందని పోషకాహార నిపుణులు రూపాలి దత్తా చెబుతున్నారు.**

పసుపు కొమ్ములు, బెల్లం వింటర్ స్పెషల్ ఫుడ్స్ అని ఇవి లోపలి నుంచి శరీరానికి మేలు చేస్తాయని తెలిపారు. సువాసనతో పాటు కొద్దిగా చేదుగా ఉండే పసుపు కొమ్ములను సంప్రదాయ వైద్య ఔషధాల్లో వినియోగిస్తారు. ఫ్రీ రాడికల్స్‌ను న్యూట్రలైజ్ చేసే ఫైటోన్యూట్రియంట్స్ వీటిలో ఉండటంతో పాటు ఇవి కణాలు దెబ్బతినకుండా కాపాడతాయని జాన్ హాప్కిన్స్ అధికారిక వెబ్‌సైట్ ఆర్టికల్ పేర్కొంది.ఇక రోజూ ఉదయాన్నే బెల్లం తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ, జీవక్రియలు మెరుగై మొత్తం శారీరక ఆరోగ్యం మెరుగవుతుంది. రోజూ పసుపు కొమ్ములు, బెల్లం కలిపితీసుకోవడం వల్ల రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడటంతో పాటు శ్వాసకోశ సమస్యలు నివారించవచ్చు. రోజంతా ఉత్సాహంగా ఉండేందుకు అవసరమైన శక్తిని అందిస్తుంది. ఇక రోజుకు ఒక టీస్పూన్ బెల్లంతో కలిపి ఐదు నుంచి పదిగ్రాముల రా టర్మరిక్‌ను తీసుకోవచ్చని న్యూట్రిషనిస్ట్ రూపాలి దత్తా సూచిస్తున్నారు.



# శ్రీవరిసాగుతో రైతులకు వరం

## తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు

## ఆరుతడి పంటల్లో శ్రీవరిదే అగ్రస్థానం

యాచారం,

సాగునీటి ఎద్దడితో పాటు తీవ్ర కరువులోనూ శ్రీవరిసాగు వరిపంటను సాగుచేయవచ్చు. తక్కువ నీటితో, తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడిని పొందవచ్చు. అనతి కాలంలోనే రైతులు శ్రీవరి సాగుతో మంచి లాభాలను పొందవ చ్చు. ఎంతటి కరువు ప్రాంతాల్లోనైనా శ్రీవరిసాగు పద్ధతితో వరిపంటను సాగుచేయ టమే కాదు ఆశించిన స్థాయిలో మంచి లాభాలను పొందవచ్చని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు.ఆరుతడి పంటలతో పాటు, శ్రీవరిసాగు సైతం రైతులను లాభాల బాటపట్టిస్తున్నది. కరువులో సైతం శ్రీవరిసాగుతో వరిపంటను అధికంగా దిగుబడి చేయవచ్చునని అధికారులు సూచిస్తున్నారు. శ్రీవరిసాగు పద్ధతిలో మెళుకువలు పాటిస్తే మంచి పంట దిగుబడిని పొంద వచ్చని పేర్కొంటున్నారు. మండలంలో శ్రీవరి సాగును మరింత విస్తరంచేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. శ్రీవరి సాగు పై మండల వ్యవసాయా ధికారి సందీప్‌కుమార్ సూచించిన సలహాలు, జాగ్రత్తలు ఇలా ఉన్నాయి.

### శ్రీవరిసాగు పొలం తయారీ

సాధారణ వరిలాగే శ్రీవరిసాగుకు పొలం తయారు చేయాలి. వరినాటేందుకు ముందుగా కరిగట్లను సిద్ధం చేసుకుని పొలంలో ఎత్తు పల్లాలులేకుండా పొలం దున్ని సిద్ధం చేసుకోవాలి. పొలం చుట్టూ లోపలి నుంచి చిన్నచిన్న గట్లు వేసుకోవాలి. శ్రీవరిసాగులో పొలం తడిగా, బురదగా పదునుగా ఉండాలి. నీరు ఎక్కువగా నిలువ ఉండకుండా చూసుకోవాలి. నీరు ఎక్కువైతే బయటికి పోవటానికి పొలంలో చిన్నచిన్న లోతైన సేడులను ఏర్పాటు చేసుకుని నాట్లు వేయటానికి పొలం సిద్ధం చేసుకోవాలి.

### నారుమడి తయారు

శ్రీ' పద్ధతిలో వరినారును 8 నుంచి 12 రోజుల్లో నాటాలి. నారు పెంచటంలో తగిన మెళకువలు పాటించాలి. దీనికోసం రెండుకిలోల మేలిరకం విత్తనాన్ని ఒక సెంటుభూమిలో పలుచగా చల్లి, పెంచితే ఎకరా పొలంలో నాటవచ్చు. భూమిని మెత్తగా దున్ని, దుమ్ము చేసి, కొంచెం ఎత్తుగా తయారుచేసి, దానికి చుట్టు కాలువ తీయాలి. తడి మట్టి జారిపోకుండా నారుమడి చుట్టూ వరిఎండు గడ్డితో కానీ వెదురు బొంగులతో ఊతం ఏర్పాటు చేయాలి. నారుమడి తయారైన తర్వాత పశువుల ఎరువులను ఒక పొరలాగా చల్లాలి.దానిమీద 24గంటలు నానబెట్టి, మండికట్టిన విత్తనాలను పలుచగా చల్లాలి. విత్తనాలపైన పలుచగా పశువుల ఎరువులను వేసి ఉంచాలి. పై నుంచి గడ్డి కప్పి ఉంచాలి. పశువుల ఎరువును వేయాలి. పై నుంచి గడ్డి కప్పి ఉంచాలి. దానిపై రోజూ నీరు చల్లుతూ తడపాలి. ఎనిమిది రోజుల్లో వరినారు రెండు నుంచి మూడు ఆకులతో ధృఢంగా పెరుగుతుంది. నారుమడి నుంచి నారును పాతపద్ధతిలో పీకకుండా మట్టితో సహావేరు చేసి ప్లాస్టిక్ ట్రేలలో పొలానికి నారును తరిలించాలి.

### వరినాట్లు వేసే విధానం

నాట్లు వేసేందుకు తయారుచేసిన పొలంలో 25పొడవు, 25 సెం.మీ. ఎడంగా ముందుగా గీతలు గీసుకోవాలి. గీతలు గీసే ప్రాంతంలో ఒక్కొక్క మొక్కను పైపైగా నాటాలి. బురద మట్టిలో సహా మొక్కలను నాటితే వాటిపై ఒత్తిడిలేకుండా స్థిరంగా బలంగా పెరుగుతాయి. మొక్కలు నాటేటప్పుడు నేల బురదపదునుగా ఉండాలి. మొక్కలను నిటారుగా, జాగ్రత్తగా నాటితేనే పంట మంచి దిగుబడినిస్తుందని నిపుణులు సూచించారు.

### కాలిబాటలు తీసే విధానం..

శ్రీవరిసాగు పద్ధతిలో ప్రతి 25సెం.మీ.నాట్లు వేయుటకు ముందుగాని 15-20 సెం.మీ. వెడల్పు 15-20 సెం.మీ.లోతులో పొలంలో పొలంలో బాటలు తీయాలి. దీని వలన గాలి, వెలుతురుతో పాటు నీరు పెట్టుకోవటానికి వీలుగా ఉంటుంది. దీంతో రైతుపొలంలో అటూఇటూ తిరిగేందుకు సైతం వీలుగా ఉంటుంది. దీంతో చీడపీడలు సైతం పంటను అంతగా ఆశించవు.

### నీరు అందించే పద్ధతి

శ్రీవరిపంటకు సాగునీరందించటంలో చాలా జాగ్రత్త అవసరం. నాటిన వరి పిలకలు బాగా వచ్చేందుకు పొలం తడితడిగా పొడిపొడిగా ఉండేలా చూసుకోవాలి. మొక్కళ్లల్లో నీరు నిలువకుండా జాగ్రత్త వహించాలి. దీని కోసం ప్రతి రెండుమీటర్లకు 15-20 సెం.మీ. వెడల్పు, 15-20 సెం.మీటర్ల లోతులో సేడులు ఏర్పాటు చేసుకోవాలి. మధ్యమధ్యలో పొలం ఆరితే నీటితో తడుపుతుండాలి. దీంతో పంటవేర్లు ఆరోగ్యంగా బలపడుతాయి. పొలంచుట్టు చిన్నచిన్న ఈనెగట్లు, ఎల్లగట్లు వేసుకోవటం వలన నీటి యాజమాన్యం సక్రమంగా జరుగుతుంది. నీరును పెడుతూ తీయటంతో కలుపు వస్తుందనే భయంతో అధిక నీటిని నిలగడితే పిలకలు రాకుండా పోతాయి. పొలంలో నీటిని బట్టి నీటిని పెట్టడం, తీయటం చేయాలి. తక్కువ నీటితోనే శ్రీవరిసాగు చేయవచ్చును. మూడునాలుగు రోజులకు సాగునీరందిస్తే చాలు శ్రీవరితో అధిక దిగుబడిని పొందవచ్చును.

### కలుపు నివారణ

శ్రీపద్ధతిలో నీరు నిలువకుండా చూడటంతో కలుపు సమస్య అధికంగా ఉంటుంది. కలుపు నివారణకు రోటరీవీడర్‌తో నాటిన పదిరోజులకొకసారి, ఆ తర్వాత పదిరోజులకొకసారి మరో రెండు నుంచి మూడు సార్లు నేలను వీడర్‌తో ముందుకు, వెనక్కి కదిలించటంతో కలుపు మొక్కలు నేలలో కలిసిపోతాయి. రోటరీవీడర్ వాడకటం వలన వేరుకు బాగా ఆక్సిజన్ అందుతుంది. దీంతో సూక్ష్మజీవులు అభివృద్ధి చెంది స్థిరీకరిస్తాయి. దీంతో వీడర్‌ను ఉపయోగించే ముందు నీటిని అధికంగా ఉంచాలి. వీడర్‌కు మట్టి అంటుకోదు. వీడర్ తేలికగా తిరుగుతుంది. లేదంటే మిగిలిన కలుపు మొక్కలను తీసివేయాలి.

### సేంద్రియ ఎరువులతో అధిక దిగుబడి



శ్రీవరిసాగులో పచ్చిరొట్ట ఎరువులైన జీలుగ, పిల్లిపెసర, జనుమువంటి సేంద్రియ ఎరువులను వాడటంతో భూసారం బాగా పెరుగుతుంది. పశువుల ఎరువును ఎకరానికి నాలుగు టన్నులను ఉపయోగించాలి. దీంతోపాటు వానపాముల ఎరువులను వాడాలి. రసాయన ఎరువుల వాడకం తగ్గుతుంది. శ్రీవరి పద్ధతిలో 8 నుంచి 12 రోజుల్లో నారు వేర్లు బాగా అభివృద్ధి చెంది, బలంగా పెరుగుతాయి. దీంతో ముప్పై నుంచి యాభై పిలకలు వస్తాయి.

### శ్రీవరితో మంచి లాభాలు

1980లో మడగాస్కర్ అనే దేశంలో శ్రీవరిసాగు పద్ధతిని రూపొందించారు. ఈ సాగు ద్వారా తక్కువ నీరు, తక్కువ పెట్టుబడితో ఎక్కువ పంట దిగుబడి, మంచి లాభాలను పొందవచ్చు. శ్రీవరితో అధికధాన్యం, గడ్డిని పొందవచ్చు. ఈ వరి పంట 7-10 రోజుల ముందే కోతకు వస్తుంది. తక్కువ విత్తన వినియోగంతో పాటు తక్కువ నీటితో పంటను ఎక్కువ సాగుచేసుకోవచ్చును. తక్కువ ఎరువులు, మందుల వినియోగంతో ఎక్కువ గింజలు, ఎక్కువ బియ్యం శ్రీవరి సాగు ద్వారా పొందవచ్చు. ఈదురు గాలులకు, తుఫాన్ గాలులకు వరి పడిపోదు. సూక్ష్మజీవుల అభివృద్ధితో భూసారం పెరుగుతుంది. దీంతో రైతులు శ్రీవరిపై మక్కువ చూపించాలి.

# భూసార పరీక్షలతో అధిక దిగుబడి

## మట్టి స్వభావం తెలుసుకునేందుకు మంచి అవకాశం

## ఇతర పంటల సాగుకు సమాయత్తమవుతున్న రైతులు

## వ్యవసాయశాఖ డివిజన్ అధికారి సత్యనారాయణ



ఇబ్రహీంపట్నం,

రాష్ట్రంలో రైతులు వరికి బదులుగా ఇతర పంటలపై దృష్టి సారించాలని ప్రభుత్వం అవగాహన కార్యక్రమాలు, ప్రచారం చేస్తున్నది. ముఖ్యంగా రైతులు ఆరుతడి పంటలైన కూరగాయలు, పప్పుదినుసులు సాగుచేయాలని ప్రభుత్వం తెలియజేస్తున్నందున ప్రతిరైతు తమ వ్యవసాయ పొలాల్లో అనుకూలంగా పండేపంటల వివరాలు తెలుసుకునేందుకు రైతులు తమ వ్యవసాయ పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకుని అనుకూలమైన



పంటలను సాగుచేసుకున్నట్లయితే అధిక దిగుబడులు సాధించుకునేందుకు అవకాశముందని ప్రతిరైతు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకుంటే ఎంతో మేలని వ్యవసాయ నిపుణులు అంటున్నారు.

రైతు తన పొలంలో అధిక దిగుబడి పొందాలన్నా రసాయన ఎరువుల వాడకం తగ్గించాలన్నా ముందుగా భూసార పరీక్షలు చేయించాలి. మట్టి స్వభావం తెలుసుకోవాలన్నా భూమిలో ఎలాంటి పంటలు పండించుకోవాలన్నా ఏయే ఎరువులు ఎంత మోతాదులో వాడాలో తెలుసుకోవాలన్నా పరీక్ష ఫలితాలకు అనుగుణంగా వాడితే రైతుకు పెట్టుబడి తగ్గడమే కాకుండా ఆశించిన దిగుబడులు వచ్చే అవకాశముంది.ప్రస్తుతం పంటల సాగుకోసం తెలంగాణ వ్యాప్తంగా వ్యవసాయ అధికారులు భూసార పరీక్షలు నిర్వహించేందుకు మట్టి నమూనా సేకరిస్తున్నారు. భూసార పరీక్ష వల్ల కలిగే లాభాలను రైతులకు వివరిస్తున్నారు. యాసంగి పంటల సాగు ప్రారంభంకానున్న నేపథ్యంలో భూసార పరీక్షలకు తరుణమిదేనని అధికారులు పేర్కొంటున్నారు. పంటలు సాగుచేసుకునే ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయాధికారులు తెలుపుతున్నారు.

## మట్టి నమూనా సేకరించే విధానం..

రైతు తన పొలంలో ఒక ఎకరంలో కనీసం ఆరు నుంచి ఎనిమిది చోట్ల ఆంగ్ల అక్షరం వీ(%ఒ%)ఆకారంలో ఆరు నుంచి ఎనిమిది అంగుళాల లోతు వరకు అంచు మట్టిని తీయాలి. సేకరించిన నమూనాలను బాగా కలిపి శుభ్రమైన గోనె సంచిలో తీసుకోవాలి. ఆ మట్టిని నీడలో పరిచిఆరబెట్టాలి. తర్వాత మట్టిని ఒక పొరగా చేసి నాలుగు భాగాలుగా విభజించాలి. మూలలకు ఎదురుగా ఉన్న మట్టిని తీసుకుని మిగిలిన మట్టిని పారేయాలి. ఇలా కనీసం అరకిలో మట్టి వచ్చే వరకు తీసుకోవాలి.ఇలా తీసుకున్న మట్టిని ఒక ప్లాస్టిక్ సంచిలో వేసి రైతు వివరాల వాటిలో ఉంచాలి. భూసార పరీక్షల కేంద్రానికి వ్యవసాయశాఖ అధికారి ద్వారా పంపించాలి. మట్టిని భూసార పరీక్ష కేంద్రంలో పరీక్ష చేసి మట్టిలో ఉన్న లవణాలు, సేంద్రియ కర్బనాలు, నత్రజని, భాస్వరం పొటాష్ తదితర పోషకాల స్థాయిని అధిక దిగుబడికి వాడాల్సిన ఎరువుల మోతాదును సూచిస్తారు.

## భూసార పరీక్షలతో లాభాలు..

పొలాల్లోని ప్రధాన పోషకాలు, సూక్ష్మ పోషకాల స్థాయిని తెలుసుకోవచ్చు. మట్టి పరీక్షల ఫలితాలతో ఏ పంట వేయాలి. ఏ పంటకు ఏయే ఎరువులు ఏ మోతాదులో వేయాలి. అనే విషయాలు తెలుసుకునే అవకాశం ఉంది.పంట పొలాల్లో చౌడ ఆమ్లస్థాయిని నిర్ధారించి వాటిని తగ్గించేందుకు అవసరమైన యాజమాన్య పద్ధతులు పాటించే అవకాశం ఉంటుంది. రసాయన ఎరువులపై అనవసర ఖర్చును తగ్గించుకునే అవకాశం ఉంటుంది.

## 20 నుంచి 30 రోజుల్లో ఫలితాలు..

భూసార పరీక్షకు సేకరించిన మట్టిని వ్యవసాయాధికారులు పరీక్షా కేంద్రాలకు పంపుతారు. అధికారులు పంపిన తర్వాత ఇరవై నుంచి ముప్పై రోజుల్లో ఫలితాలను ఆన్‌లైన్‌లో అందజేస్తారు. దీంతోపాటు రైతుకు భూసార పరీక్షలకు సంబంధించిన ఆరోగ్యకార్డును అందజేస్తారు. ప్రస్తుతం భూసార పరీక్షల మట్టిని సేకరించి అందిస్తే కనీసం నెలరోజుల వరకు ఫలితాలు వచ్చే అవకాశం ఉంటుంది. ఏటా సగం రైతులకు సంబంధించిన భూసార పరీక్షలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే సగం మంది రైతులకు చెందని భూసార పరీక్షలు పూర్తిచేయాలనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారు.

## భూసార పరీక్షలు తప్పనిసరి

రైతులు భూసార పరీక్షలు చేయించుని తమ వ్యవసాయ పొలాల్లో అనుకూలమైన పంటలను సాగుచేసుకునేందుకు వీలుంటుంది. అదేవిధంగా అధిక దిగుబడులు సాధించేందుకు సులువుగా ఉంటుంది. భూ సారాన్ని బట్టి ఎంతమేరకు ఎరువులను వాడవచ్చునేది తెలిస్తుంది. ప్రస్తుతం రైతులు వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు తమ పొలాల్లో ఏయేపంటలు సాగుచేసుకుంటే బాగుంటుందో తెలుసుకునేందుకు భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలి. రైతులు భూసార పరీక్షలు చేయించడం ద్వారా మంచి దిగుబడులు సాధించవచ్చు.


# ఆ వాష్ మంచిదేనా?

అసలు వ్జైనల్ వాష్ అవసరం ఏమిటన్నది నాకు అర్థం కాదు. చాలామంది వీటితో యోని బయటే కాదు, లోపలా కడుగుతున్నారు. ఇది చాలా ప్రమాదకరం. యోని ప్రాంతంలోని తేమకు ఇవి హాని చేస్తాయి. అక్కడ పీహెచ్ స్థాయి ఆ వాష్ మంచిదేనా?వ్జైనల్ వాష్ పేరిట రకరకాల ఉత్పత్తులు మార్కెట్లోకి వస్తున్నాయి. యోని ప్రాంతాన్ని శుభ్రపరిచేందుకు వీటిని వాడవచ్చా? లేదంటే, ఇదేమైనా మార్కెట్ మాయాజాలమా?అసలు వ్జైనల్ వాష్ అవసరం ఏమిటన్నది నాకు అర్థం కాదు. చాలామంది వీటితో యోని బయటే కాదు, లోపలా కడుగుతున్నారు. ఇది చాలా ప్రమాదకరం. యోని ప్రాంతంలోని తేమకు ఇవి హాని చేస్తాయి. అక్కడ పీహెచ్ స్థాయి నాలుగు కంటే తక్కువగా ఉంటుంది. అంటే ఆమ్ల గుణం అధికం అన్నమాట. దానివల్ల ఎలాంటి హానికారక క్రిములూ పెరగకుండా ఉంటాయి. సాధారణంగా ఈస్ట్రోజెన్ హార్మోన్ ప్రభావంతో యోని గోడల మీద గ్లైకోజెన్ గ్రాన్యూల్స్ అనే ఒక రకం చక్కెరలు ఏర్పడతాయి. ఇక్కడ ఉండే లాక్టోబ్యాసిల్లై అనే మంచి బ్యాక్టీరియా చక్కెరలపై చర్య జరపడంతో ఆమ్లాలు రూపొందుతాయి.అయితే, అండం విడుదల సమయంలో తీగల్లాంటి స్రావాలు వస్తాయి. దీంతో ఇక్కడ ఆమ్ల స్వభావం తగ్గిపోతుంది. ఎందుకంటే శుక్రకణాలు క్షార స్వభావాన్ని కలిగి ఉంటాయి. ఇవి రెండూ సమం అయినప్పుడే శుక్రకణాలు లోపలికి వెళ్లగలుగుతాయి. అలా కాకపోతే అవి చనిపోతాయి. దీనినంతా నియంత్రించే లాక్టోబ్యాసిల్లై కూడా ఈ తరహా వాష్‌ల వల్ల మరణిస్తాయి. జిగురూ మటుమాయం అవుతుంది.

ఇది ప్రమాదకర ధోరణి! ఈ బ్యాక్టీరియా లేక పోవడం వల్ల అక్కడ దురద, బ్యాక్టీరియల్ వ్జైనోసిస్‌లాంటి వ్యాధులతో పాటు ఫంగల్ ఇన్‌ఫెక్షన్లూ వచ్చే అవకాశం ఉంది. అందుకే, శుభ్రమైన నీళ్లతో ఆ ప్రాంతాన్ని బయట వరకూకడిగితే చాలు. ఎన్ని ప్రకటనలు గుప్పించినా.. సున్నితమైన చోట రసాయన వాష్‌లు వాడనేకూడదు.



7
హైదరాబాద్
శుక్రవారం, 22 డిసెంబర్ 2023
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA




# సలార్?, ఉగ్రం స్టోరీలు ఒక్కటేనా.? ప్రశాంత్ నీల్ ఏం చెప్పారంటే?


పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న చిత్రం సలార్. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో వస్తోన్న ఈ మూవీని కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తున్నాడు. సలార్ రెండు పార్టులుగా వస్తుండగా.. సలార్ పార్ట్ 1 సీజ్ ఫైర్ డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి ప్రశాంత్ నీల్ గతంలో తెరకెక్కించిన ఉగ్రం సినిమాకు సలార్ రీమేక్ అని వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పుకార్లు నిజమయ్యాయి. ఈ విషయాన్ని దర్శకుడు ప్రశాంత్ నీలే ప్రకటించాడు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నీల్ సలార్ కథ ఉగ్రం సినిమా బేస్ చేసుకుని రాసింది అని చెప్పుకోచ్చాడు. ఉగ్రం సినిమాను భారీ ఎత్తున ఆడియన్స్ నడుమ థియేటర్స్ లో చూడాలని అనుకున్నాను, కానీ 2014 టైంలో సినిమా రిలీజ్ అయినప్పుడు నేను అనుకున్నంత హిట్ అవ్వలేదు. చాలా పెద్ద రేంజ్‌లో ఊహించా. ఉగ్రం కథకి చాలా పెద్ద స్కోప్ ఉంది. కేజీఎఫ్ రేంజ్ కథ అది. అందులో చెప్పలేకపోయినా పాయింట్స్‌ను సలార్ రూపంలో తీసాను. అందుకే సలార్ సినిమా కథ ఉగ్రంని పోలి ఉంటుంది అంటూ నీల్ వెల్లడించారు.





## షూటింగ్ కంప్లీట్ చేసుకున్న తాప్సీ 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా'

2021లో మర్డర్ మిస్టరీ కథాంశంతో వచ్చి ఓటీటీలో బ్లాక్ బస్టర్ అందుకున్న చిత్రం 'హసీన్ దిల్‌రుబా'. బాలీవుడ్ భామ తాప్సీ పన్ను , విక్రాంత్ మాస్సే ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం నేరుగా నెట్‌ఫ్లిక్స్‌లో విడుదలై మంచి రికార్డు వ్యూస్ సాధించింది. అయితే ఈ సూపర్ హిట్ మూవీకి ఇప్పుడు సీక్వెల్ రాబోతుంది. 'ఫిర్ ఆయీ హసీన్ దిల్‌రుబా' అంటూ ఈ సినిమా రానుండగా ఫస్ట్ పార్ట్‌లో నటించిన విక్రాంత్ మాస్సే తాప్సీ , ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. జయ్‌ప్రద్ దేశాయ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ షూటింగ్ పూర్తయినట్లు చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. దీనితో పాటు ఒక ఫొటో కూడా పంచుకుంది.



## తండేల్ పోరాటం షురూ..



# వందశాతం సక్సెస్ రేట్ ఉన్న హీరోయిన్ ఎవరో తెలుసా?

తెలుగులో వందశాతం సక్సెస్ రేట్ ఉన్న కథానాయిక సంయుక్త మీనన్. ఇక్కడ ఆమె చేసిన బీమ్లానాయక్, బింబిసార, సర్, విరూపాక్ష అన్నీ విజయాలే. త్వరలో 'డెవిల్' రాబోతున్నది. ఈ సినిమా కూడా సెంటిమెంట్‌ని కొనసాగించడం ఖాయమని చిత్రయూనిట్ నమ్మకం వ్యక్తం చేస్తున్నది. ఇదిలావుంటే తన పాత్రల గురించి, సక్సెస్‌ల గురించి సంయుక్త ఇటీవల మాట్లాడింది. ' పద్నాలుగు సినిమాలు మలయాళంలో చేశాను. తెలుగు, తమిళ భాషల్లో చెరో నాలుగు చేశాను. నా కెరీర్‌లో గొప్ప విజయాలన్నీ తెలుగులోనే వచ్చాయి. అందుకే తెలుగు నాకు లక్కీయస్ట్ ఇండస్ట్రీ. పైగా చేసిన నాలుగు సినిమాల్లోనూ విభిన్న పాత్రలే. 'భీమ్లానాయక్'లో సాధారణ గృహిణిగా నటించాను. 'బింబిసార'లో యువరాణిగా ఫోక్‌లర్ కేరక్టర్ చేశాను. 'సర్'లో సామాజికదృక్పథం కలిగిన ఉపాధ్యాయురాలిని. 'విరూపాక్ష'లో మీకు తెలిసిందే.. అన్నీ పొంతన లేని పాత్రలే. రానున్న 'డెవిల్' పీరియాడికల్ ఫిల్మ్. అందులో పాత్ర గురించి ఇప్పుడే రివీల్ చేయదలచుకోలేదు. భిన్నమైన పాత్ర అని మాత్రం చెప్పగలను.

## చూపులతో మత్తెక్కిస్తున్న శ్రీలీల..

# జీడీపీలో తగ్గిన వ్యవసాయం వాటా

## 30 ఏండ్లలో 35 శాతం నుంచి 15 శాతానికి పతనం

### పెరిగిన సేవలు, పారిశ్రామిక రంగాలు : మంత్రి అర్జున్ ముండ్రా వెల్లడి



**న్యూఢిల్లీ :**

దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాగా ఉన్న వ్యవసాయ రంగం పరపతి క్రమంగా తగ్గిపోతోంది. కోవిడ్ సమయంలోనూ అన్ని రంగాలు విఫలం కాగా.. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు జీడీపీకి మద్దతుగా నిలిచాయి. అయినా ప్రభుత్వాలు వ్యవసాయంపై చేస్తున్న నిర్లక్ష్యంతో ఆ రంగం జీడీపీలో క్రమంగా కీలక వాటాను కోల్పోతోంది. ఇందుకు కేంద్ర మంత్రి లోకసభకు ఇచ్చిన వివరణనే నిదర్శనం. "జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 1990-91లో 35 శాతంగా ఉంది. 2022-23లో 15 శాతానికి తగ్గింది. పారిశ్రామిక, సర్వీస్ సెక్టార్ వేగంగా వృద్ధి చెందడంతోనే వ్యవసాయ రంగం వాటా తగ్గింది." అని లోక్‌సభలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండ్రా అన్నారు. ఉత్పత్తి పడిపోవడం వల్ల వ్యవసాయ రంగం వాటా తగ్గిపోలేదని.. పరిశ్రమలు, సర్వీస్ సెక్టార్‌లో ఉత్పత్తులు వేగంగా పెరగడమే కారణమన్నారు. వ్యవసాయం, అనుబంధ రంగాలు గత ఐదేండ్లలో ఏడాదికి 4శాతం చొప్పున వృద్ధి సాధించాయన్నారు. వ్యవసాయానికి సంబంధించి కేవలం మన దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా ఇలాంటి పరిస్థితులే ఉన్నాయన్నారు. గ్లోబల్ జీడీపీలో వ్యవసాయ రంగం వాటా 4శాతంగా ఉందన్నారు. వ్యవసాయ రంగంలో ఉత్పత్తి పెంచడానికి, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు, వనరులను సమర్థంగా వినియోగించేందకు ప్రభుత్వం వివిధ పథకాలు, సంస్కరణలు తీసుకొచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. 2019 నుంచి పీఎం కిసాన్ కింద ఏడాదికి మూడు విడతల్లో ఎకరాకు మొత్తంగా రూ.6వేలు ఇస్తుందన్నారు. 11 కోట్ల మంది రైతులకు ఇప్పటి వరకు రూ.2.81 లక్షల కోట్లు అందించామన్నారు.

# అనారోగ్యంతో ఉన్న వ్యక్తిని ఆదుకున్న వాసవి క్లబ్ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్




**కోదాడ అక్షిత ప్రతినిధి**

వాసవి క్లబ్ కోదాడ ఆధ్వర్యములో ఈరోజు వాసవి క్లబ్ అధ్యక్షులు ఇమ్మడి సతీష్ కుమార్తె ఆముక్తమాల్యద జన్మదినం సందర్భముగా స్థానిక ఆజాద్ నగర్ లో నివాసం ఉంటు బీదరికం తో బాధపడుతున్న ఆదినారాయణ అనారోగ్యం ఖర్చుల కింద కావలసిన మందులు, నెలకు సరిపడా నిత్యావసర కిరాణా సామగ్రి అందచేయటం జరిగింది. ఉపాధ్యక్షులు కొత్తా శ్రీకాంత్ ఆదినారాయణ పరిస్థితిని తెలుసుకొని అధ్యక్షులు ఇమ్మడి సతీష్ దృష్టికి తీసుకు రావటంతో వెంటనే స్పందించి సహాయం అందించినట్లు వారు తెలిపారు పిల్లల పుట్టినరోజు వేడుకలను వృధా ఖర్చులతో కాకుండా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు ఇమ్మడి సతీష్ బాబు, కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐపీసీ చల్లా విజయశేఖర్, రీజియన్ చైర్మన్ జగనీ ప్రసాద్ ఆర్ ఇ సి డోగుపర్తి హైమావతి, జోన్ చైర్మన్ చల్లా లక్ష్మి నరసయ్య, ఉపాధ్యక్షులు రంగా కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు గుడుగుంట్ల సాయి, ఉపాధ్యక్షులు కొత్తా శ్రీకాంత్, శ్రీరంగం లక్ష్మణ్, వెంపటి వెంకటేశ్వర్లు, వెంపటి రంజిత్ కుమార్, ఇమ్మడి సంధ్యారాణి, బేబీ ఇమ్మడి ఆముక్తమాల్యద తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు

### -జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్
### -జిల్లా అనుబంద సంఘ అధ్యక్షులతో ముఖ్య సమావేశం



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు విశేష కృషి చేసిన జిల్లా అనుబంద సంఘ అధ్యక్షులతో పాటు ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో జిల్లా కాంగ్రెస్ అనుబంద సంఘ అధ్యక్షులతో ముఖ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికీ అందేలా పార్టీ తరపున కృషి చేయాలని కోరారు.తొమ్మిది ఏండ్ల నుండి అధికారంలో లేకపోయినా పార్టీ వెన్నంటే ఉండి ప్రజా సమస్యలపై నిత్యం పోరాడిన ఫలితంతోనే నేడు ప్రజలు అధికారం కట్టబెట్టారని గుర్తు చేశారు.ప్రభుత్వానికి ప్రజలకు వారధిల ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆయా మండలాల్లో ఆయా అధ్యక్షులు లబ్ధి దారుల ఎంపికలో అనుబంద సంఘ అధ్యక్షులు సహకారాలు అందించాలని కోరారు. త్వరలో టీపిసిసి లో మార్పులు చేర్పులు ఉంటాయని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ఖమ్మం కాంగ్రెస్ పై మంచి అభిప్రాయంతో ఉన్నాయని అందుకే జిల్లాకు మూడు మంత్రి పదవులు దక్కాయని తెలియాజేశారు.అనంతరం జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులకు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శాలువాలతో సత్కరించారు. రానున్న ఎన్నికల్లో ఇదే స్ఫూర్తితో పనిచేసి పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు గౌస్ జిల్లా ఐఎన్ టియూసి అధ్యక్షులు కొత్తా సీతారాములు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లో సామర్థ్యాలను సాధించాలి







### దర్మకంచ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య...

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల్లో మెరుగైన విద్యాసామర్థ్యాలు సాధించడానికి అమలు చేస్తున్న ఉన్నతి, లక్ష్య కార్యక్రమాలను పరిశీలించడానికి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య గురువారం ధర్మకంచ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి, కార్యక్రమాల అమలు తీరును ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.10వ తరగతి విద్యార్థులను వివిధ సబ్జెక్టులపై వారి విద్యా సామర్థ్యాలను పరీక్షించారు.అలాగే ఉన్నతి,లక్ష్య బోధనా అభ్యసన ప్రక్రియలపై విద్యార్థుల అవగాహనను పరిశీలించారు. తరగతి గది బోధనలో విద్యార్థులకు ప్రత్యక్ష అనుభవాలు కల్పించడానికి దృశ్యమాధ్యమాలను,ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డును తరచుగా ఉపయోగించాలని తద్వారా విద్యార్థులలో అవగాహన మెరుగవుతుందని ఉపాధ్యాయులకు సూచించారు.పదో తరగతి విద్యార్థులను అన్ని సబ్జెక్టుల్లో ప్రాథమిక అంశాలపై ప్రశ్నించి సమాధానాలు రాబట్టారు. రాబోయే పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థుల ందరూ ఉత్తీర్ణులు కావడానికి సరైన ప్రణాళికతో విద్యార్థులను సంసిద్ధులను చేయాలని ప్రధానోపాధ్యాయులను ఉపాధ్యాయులను ఆదేశించారు. అన్ని పాఠశాలల్లో ఉన్నతి,లక్ష్య కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి విద్యార్థుల విద్యా నైపుణ్యాలను పెంపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ఏఎంవో శ్రీనివాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కొండా సురేఖను కలిసిన రామకృష్ణ



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి మంత్రి కొండ సురేఖని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ ఎంపీ ఆస్పిరేంట్ మర్యాదపూర్వకంగా కలిసారు.వరంగల్ పార్లమెంట్ కి సంబంధించిన బాధ్యతలని మంత్రి కొండా సురేఖకి అప్పగించి ఇంచార్గ్ గా నియమించారు. దీనికిగాను హైదరాబాద్ లో కాంగ్రెస్ కార్యకర్తలతో రామకృష్ణ కలవడం జరిగింది.డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతు వరంగల్ తూర్పు నుంచి కొండ సురేఖ ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి పదవి స్వీకరించడం చాలా సంతోషకరమని సురేఖ కి కష్టపడే తత్వం ఉంది కాబట్టి ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని ఎవరికి ఏ సమస్య వచ్చినా కూడా వెంటనే తీరుస్తారని రామకృష్ణ అన్నారు. వరంగల్ పార్లమెంట్ కి సంబంధించి కొండా సురేఖకి బాధ్యతలు అప్పగించినందుకుగాను ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల కి మేమందరము కూడా కష్టపడి పని చేస్తామని రామకృష్ణ అన్నారు. ఈ కార్యక్రమం లో భాస్కర్ సాంబయ్య ప్రకాష్ రమేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డులో పర్యటించిన. కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ...



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరది శంభీపూర్ 26వ వార్డులో గురువారం. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, కౌన్సిలర్. శంభీపూర్ క్రిష్ణ స్థానికులతో కలిసి పర్యటించారు.ఈసందర్భంగా.మాట్లాడుతూ అభివృద్ధికి ఎల్లవేలలా కృషి చేస్తానన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించే దిశగా.పనిచేస్తామన్నారు. అనంతరం వార్డులో ని ప్రజా సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యుల పాల్గొన్నారు..

# ఆడిట్‌కు రికార్డులను సిద్ధం చేసుకోవాలి.. గార్లపాటి జ్యోతిలక్ష్మి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**



మిర్యాలగూడ మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీకి సోషల్ ఆడిట్ సిబ్బంధి ఆడిట్ చేసెందుకు వస్తునన్నారని ఆడిట్ రికార్డులను సిద్దం చేసుకోవాలని మిర్యాలగూడ ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి ఆదేశించారు. గురువారం మండల పరిషత్ హాలులో జరిగిన గ్రామ పంచాయతీ కార్యదర్శుల, మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ నర్సరీలోని బ్యాగులలో తగిన మట్టిని ఏర్పాటు చేసుకొని విత్తనాలను వేయాలని ఆదేశించారు.హరితహారంలో బాగంగా నాటిన మొక్కలలోఎండి పోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటాలన్నారు. ఉపయోగకరమైన మొక్కలను పెంచాలన్నారు. ప్రతి నర్సరీలకు వనసేవక్ లను నియమించి అన్నీ మొక్కలకి వాచర్లని నీరు పోసి మొక్కలకు సంరక్షించవలసిందిగా సూచించారు.సమావేశంలో ఎంపిఓ టి.వీరారెడ్డి, ఇసి కళావతి, పర్యవేక్షకులు పి.కరుణాకర్ రావు, ఎస్ఎ సిహెచ్.భరద్వాజ కార్యాలయ సిబ్బంది, గ్రామపంచాయితి కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు, ఈ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# 23న మండల సర్వసభ్య సమీక్షా సమావేశం.. ఎంపీడీఓ అవిరెండ్ల జానయ్య

**వేములపల్లి, అక్షిత ప్రతినిధి :**

ఈ నెల23న వేములపల్లి మండల ప్రజాపరిషత్ సర్వసభ్యసమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ అవిరేండ్ల జానయ్య తెలిపారు. ఎంపిపి పుట్టల సునీతకృపయ్య అధ్యక్షతన శనివారం 9:30లకు మండల కేంద్రములోనిఎంపీడీఓ కార్యాలయసమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమీక్షాసమావేశానికి గౌరవ ఎంపిటిసి సభ్యులు,సర్పంచులు,మండలానికి చెందిన ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.మండలంలోనివివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు తమ శాఖలకు సంబం ధించిన పూర్తి సమాచారంతో సకా లంలో హాజరై సర్వసభ్య సమీక్షా సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073



www.aakshitha.com

People's voice

అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శుక్రవారం, 22 డిసెంబర్ 2023 పేజీలు : 8


ఆకస్మిక తనిఖీ...



వార్త 8లో

# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

## కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరువయ్యేలా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

## డాక్టర్ తమిళిసై సౌందర రాజన్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** కేంద్ర ప్రభుత్వం అందిస్తోన్న సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం లోని మీర్ ఖాన్ పేట గ్రామపంచాయతీలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో గవర్నర్ ...మిగతా 2లో



## దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

వార్త 8లో



## మురళీధర్ రావును కలిసిన బాలనగర్ బిజెపి పార్టీ యువకులు

వార్త 8లో



## కారు అతివేగంతో యువకుడి బలి

వార్త 2లో

## ఓటరు జాబితా సవరణ దరఖాస్తులను పరిష్కరించాలి



వార్త 6లో



## కూకట్‌పల్లి బిజెపి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం...

వార్త 8లో

## ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో విచారణ జరపాలి : పోలీస్ కమిషనర్



వార్త 8లో

# దళిత బంధు గ్రౌండింగ్ చేయుటకు ఆదేశాలు ఇవ్వండి

## నల్లగొండలో అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

నల్లగొండ నియోజక వర్గం లోని దళిత బంధు లబ్ధిదారులు 1055 మందికి జిల్లా కలెక్టర్ గారి ద్వారా ప్రొసీడింగ్ ఇచ్చి లబ్ధిదారుల ఎంపిక పూర్తి అయినందున నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రికి విన్నవిస్తూ నల్లగొండ భాస్కర్ టాకీస్ చౌరస్తా వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున బకరం శ్రీనివాస్ కాంచనపల్లి విమలమ్మ అద్దంకి రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల ప్రకారంగా నలగొండ నియోజకవర్గంలో దళిత బంధు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని ఎస్సీ కార్పొరేషన్కు నిధులు కూడా రావడం జరిగిందని గౌరవ ముఖ్యమంత్రి వెంటనే గ్రౌండిక్కి పూర్తి చేయుటకు ఆదేశాలు ఇవ్వాలని గౌరవ జిల్లా కలెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గ్రౌండ్ పూర్తి చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. లేనిపక్షంలో లబ్ధిదారుల కుటుంబాల చేత ఆందోళన పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల దినోత్సవం

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**



జిల్లాస్థాయిలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం నేడు రాయగిరిలోని లింగ బసవ ఫంక్షన్ హాల్ నందు జి .అన్నపూర్ణ జిల్లా సంక్షేమ అధికారి మహిళ శిశు వికలాంగుల, వయో వృద్ధుల సమంక్షేమయాదాద్రి భువనగిరి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బిక్కు నాయక్ జిల్లా వైస్ ఛైర్మెన్ ఎంపీపీలు నరాల నిర్మల భూఖ్య సుశీల తుర్కపల్లి ను తి రమేష్. వలిగొండ జెడ్పీటీసీ బీర్ల మల్లయ్య భువనగిరి శ్రీమతి తోటకురి అనురాధ. జెడ్పీటిసీ యాదగిరి . డివ్యాంగుల సంఘాల వారు దివ్యాంగుల కమిటి మెంబర్లు జిల్లా సంక్షేమ అధికారి మహిళ శిశు వికలాంగుల వయో వృద్ధుల సంక్షేమ కార్యాలయ సూపర్నిడెంట్ జి శశికళ మరియు కార్యాలయ సిబ్బంది. ప్రాజెక్ట్ అధికారినులు మొదలయిన వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమ%శీ%లో ఆటల పోటీలలో గెలుపొందిన దివ్యాంగులకు ప్రశంసా పత్రాలను మరియు జిల్లా లోని దివ్యాన్గుల అసోసియేష్ సభ్యులకు జ్ఞాపకలతో సన్మాని%శీ%చటం జరిగింది. నరాల నిర్మల ఎంపీపీ మాట్లాడుతూ. ఇటువంటి ప్రోగ్రామ్ లను మండల స్థాయిలో నిర్వహిస్తే బాగుంటది ఆని తెలియ జేసినారు. భూక్యా సుశీల తుర్కపల్లి ఎంపీపీ తుర్కపల్లి దివ్యా%శీ%గుల సమస్యల ఏవయిన ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని కొరినారు. నూతి రమేష్ మాట్లాడుతూ దివ్యాంగులు ప్రభుత్వ ప్రయివేటు రంగాలలో ముందుండాలని ఆకాంక్షించారు. బీరు మల్లయ్య భువనగిరి జెడ్పీటీసీ దివ్యాంగులు ఆటల పోటీలలో పాల్గొడం వల్ల మానసిక ప్రశాంతత. ఆరోగ్యం కలుగుతుందని ఉంటుందని తెలిపారు. తోటకూర అనురాధ జెడ్పీ టీసీ దివ్యాంగులు అన్ని రంగాల్లో పాల్గొనాలని వారు తలుచుకుంటే అన్ని రంగాలలో విజయం సాధిస్తారని వారిని ఎవరు దూషించరాదని చిన్న చూపు చూడకుండా వారిపట్ల సత్ప్రవర్తన కలిగి ఉండాలని కోరినారు. బీక్కు నాయక్ జిల్లా వైస్ చైర్మన్ యాదాద్రి భువనగిరి మాట్లాడుతూ దివ్యాంగులకు సాధారణ వ్యక్తుల కన్నా ఐక్యూ లెవెల్ ఎక్కువగా ఉంటుందని అవకాశం లభిస్తే అన్ని రంగాలలో ముందు ఉంటారని కళ్ళు లేకున్నా బ్రెయిలీ లిపితో చదువుకొని కలెక్టర్లు సైతం అయ్యారని దీనిని స్ఫూర్తిగా తీసుకోవాలని తెలియజేసినారు తెలియజేసినారు జి అన్నపూర్ణ జిల్లా సంక్షేమ అధికారి మహిళ మరియు వయోవృద్ధుల సంక్షేమం యాదాద్రి భువనగిరి మాట్లాడుతూ ఆటల పోటీలు లలో పాల్గొనడం వల్ల వారికీ మానసిక ప్రశాంతత శారీరక దృఢత్వం అందరితో కలిసిపోయే గుణాన్ని అలవర్చు కొగలుగుతారని మరియు వీరికి కావాల్సిన ప్రభుత్వం నుండి అందవలసిన 6అన్ని సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తూ వారి సమస్యలను కూడా కార్యలయం ద్వార పరిష్కరిస్తున్నామని తెలియ జేసినారు.



# వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



(మొదటి పేజీ తరువాయి)

ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాల ఫలాలను ప్రజలకు చేరవేసేందుకు, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఈ యాత్ర సమాజంలోని చిట్టచివరి వ్యక్తికి చేరుతుందన్నారు. ముఖ్యంగా పీఎం ఆవాస్ యోజన, అటల్ పెన్షన్ యోజన, ఎంజీఎన్ఆర్ఈజీఏ, వడ్డీ లేని రుణాలు, పీఎం ఉజ్వల, వ్యవసాయ సంబంధిత పథకాలపై ఈ ఆడియో విజువల్ వ్యాన్లు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాయి. తెలంగాణలో ఈ యాత్ర 2024 జనవరి 26 వరకు కొనసాగనుందని గవర్నర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగా రెడ్డి జిల్లా పాలనాధికారి భారతి హొలికేరి తో పాటు లీడ్ బ్యాంక్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను గవర్నర్ సందర్శించారు. డ్రోన్ ప్రదర్శన ను కూడా గవర్నర్ తిలకించారు. ఎల్ఈడీ వ్యాన్ల ద్వారా ప్రధాన మంత్రి సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తెలంగాణలోని 12 వేల గ్రామ పంచాయతీల్లో రోజుకు రెండు గ్రామ పంచాయతీలను కవర్ చేయనున్నారు. కేంద్రం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని పథకాల లబ్ధిదారులను చేరనుంది. జనవరి 26 , 2024 వరకు తెలంగాణలో ఈ యాత్ర సాగనుంది.

# కారు అతివేగంతో యువకుడి బలి

**భూదాన్ పోచంపల్లి, అక్షిత న్యూస్ :**



భూదాన్ పోచంపల్లి మండలం జలాల్ పురం గ్రామంలో నిన్న రాత్రి 11:45 నిమిషాలకు జరిగినటువంటి ప్రమాదంలో యువకుడి అకాల మరణం ఈ ప్రమాదం జలాల్పూర్ గ్రామంలోని సబ్ స్టేషన్ వద్ద జరిగింది. డ్రైవర్ నిర్లక్ష్యం మరియు అక్కడ ఎలాంటి విధిదీపాలు లేకపోవడంతో రోడ్డు సరిగ్గా కనిపెంచకపోవడం కూడా కారణమని అక్కడ పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఐదు మంది యువకులు కలిసి నిన్న ఒక కారును సెల్ఫ్ డ్రైవ్ గా అద్దెకు తీసుకొని కార్యక్రమం ముగిసిన తర్వాత తిరిగి ఇంటికి బయలుదేరగా ఈ సంఘటన జరిగింది. ఈ ప్రమాదంలో కేసారం ప్రశాంత్ అక్కడే దుర్మరణం చెందారు మిగిలిన నలుగురిలో ఒకరికి ప్రాణప్రయస్థితిలో ఉండగా ముగ్గురు మాత్రం ప్రాణాలనుంచి ఎలాంటి గాయాలు లేకుండా బయటపడ్డారు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పోచంపల్లి నుండి జలాల్పురం గ్రామం వరకు వీధిలైట్లు గురించి గవర్నమెంట్ దృష్టికి తీసుకెళ్లినా గాని ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో ఈ ప్రదేశంలో ఎలాంటి నేరాలు ఘోరాలు జరిగిన గాని ఎలాంటి యాక్సిడెంట్స్ జరిగిన కానీ నిందితులు కనిపించకపోవడం జరుగుతుంది. అందులోనే ముఖ్య కారణం చెప్పాలంటే అక్కడ రోడ్డు సరిగ్గా లేదు అని కాకుండా అక్కడ వీధిలైట్లు లేకపోవడంతో ఎదురు వ్యక్తి కనపడనంత చీకటిగా ఉండటం వలన ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పుకోవచ్చు, కాబట్టి ప్రభుత్వం వెంటనే ఇలాంటి చర్య పై స్పందించి వెంటనే వీధిలైట్లు వీధిలైట్లు వేపించి మూలమలుపుల దగ్గర పెద్ద వృక్షాలు తొలగించి ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చూసుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు, బైరు భరత్ కుమార్, గడ్డం నవీన్ కుమార్, ప్రమాదంపై స్పందించడం జరిగింది .

# పందిరి విధానంలో కాకరపంట సాగు

## ఏడాది పొడవునా నాణ్యమైన దిగుబడి.. స్థిరమైన ధర 65 రోజుల్లోనే పంట చేతికి.. విత్తనాల ఎంపికే ప్రాధానం

యాలాల, కాకర అనగానే అందరికీ చేదు గుర్తుకొస్తుంది. కానీ పందిరి జాతి కూరగాయల్లో కాకరకు విశిష్ట స్థానం ఉన్నది. మార్కెట్‌కు అనుగుణంగా పంట ను సాగు చేస్తే అధిక లాభాలను ఆర్జించొచ్చని నిరూపించాడు మండలంలోని సంగాయిగుట్టతండాకు చెందిన రైతు రమావత్ పాండ్యానాయక్. తనకున్న ఎకరం పొలంతోపాటు మరో అర ఎకరం పొలాన్ని కౌలు కు తీసుకుని నిలువు పందిరి విధానంలో రెండేండ్లుగా కాకరను సాగు చేస్తున్నాడు. ఏడాది పొడువునా.. నాణ్యమైన దిగుబడిని తీస్తూ నిరంతరంగా ఆదాయాన్ని పొందుతున్నాడు. అధిక దిగుబడినిచ్చే సంకరజాతి రకాలు, అందుబాటులో మార్కెట్ సౌకర్యం ఉండడంతో కాకరసాగు ఎంతో లాభదాయకంగా ఉన్నది.రైతు రమావత్ పాండ్యానాయక్ పందిరి విధానంలో కాకుండా నిలువు పందిరి పద్ధతిలో కాకర పంటను సాగు చేస్తున్నాడు. ఈ విధానంలో మొదట కొంచెం ఖర్చు ఎక్కువైనప్పటికీ తర్వాత ఖర్చులు తగ్గుతాయని.. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను సాధించొచ్చని అతడు పేర్కొంటున్నాడు.తీగజాతి కూరగాయలు తినడం వల్ల బరువు తగ్గడంతోపాటు క్యాన్సర్‌ను తగ్గిస్తుంది. దీంతో మార్కెట్‌లో వీటిని మంచి డిమాండ్ ఉంటుంది. యాజమా న్య పద్ధతులు, మెళకువలు పాటిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందొచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

## జాగ్రత్తలతో లాభాలు..

తీగజాతి కూరగాయల సాగు చాలా తేలిక. ఖర్చు కూడా తక్కువే. ఇవి ఎగబాకేందుకు వెదురు కర్రలతో పందిళ్లు వేసి వాటిపైకి ఎక్కేందుకు తాళ్లను కట్టాలి. పందిరి వేస్తే కాచిన కాయలు కిందకు వేలాడుతాయి. ఇలా వేలాడిన వాటిని తెంపడం సులభం. ఇలా పండించిన కూరగాయలతో అధిక లాభాలను పొందొచ్చు. తీగజాతి కూరగాయల పంటలకు డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలలు సరైన సమయం. అందువల్ల రైతులు దృష్టి సారించాలి. సోరకాయ, దోసకాయ, కాకరకాయ విత్తనాలను జనవరి రెండోమాసం నుంచి ఫిబ్రవరి చివరి వరకు విత్తుకోవాలి. బీర విత్తనాలను డిసెంబర్ రెండోవారం నుంచి ఫిబ్రవరి చివరి వరకు విత్తుకోవచ్చు. దొండ జూన్, జూలై నెలల్లో విత్తుకోవాలి.

## కాకరతో ఆరోగ్యం పదిలం

కాకరను పచ్చిగా తింటేనే ఎక్కువ లాభాలు. కాకర జ్యూస్ చేసుకొని తాగినా మంచి ఫలితాలు ఉంటాయి. రోగ నిరోధక శక్తిని బలపరుస్తుంది. మెదడు మరింత చురుకుగా పనిచేసేందుకు ఉపయోగపడుతుంది. మధుమేహం ఉన్న రోగులకు ఇది ఎంతో మేలు చేస్తుంది. మధుమేహం అధికం కాకుండా నిరోధిస్తుంది. బీపీని అదుపులో ఉంచడమే కాకుండా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కాకర జ్యూస్‌లోని పీచు పొట్టను ఆరోగ్యంగా ఉంచుతుంది. జీర్ణ సమస్యలు రాకుండా సహాయపడుతుంది. బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. కాకర జ్యూస్‌లో తేనె, క్యారెట్, ఆపిల్ జ్యూస్ వంటి పదార్థాలు కలుపుకొని తాగవచ్చు.

**డా.అనూష, యాలాల మండల వైద్యాధికారి**

మార్కెట్‌లో కాకరకు మంచి డిమాండ్ ఉన్నది. ఏడాది పొడుగునా దీనికి స్థిరమైన ధర ఉంటుంది. 60 నుంచి 65 రోజుల్లో పంట చేతికి వస్తుంది. విత్తనాలను మన ప్రాంత వాతావరణానికి, నెలలకు అనువైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలి. కోయంబత్తూర్ లాంగ్, మహికో గ్రీన్‌లాండ్, గ్రీన్, ఆర్మ హరితలతో అధిక లాభాలను పొందొచ్చు. విత్తనశుద్ధితో వేరుకుళ్లు సమస్యలు రావు. ఎకరంన్నర సాగు చేయగా రూ.68 వేలు వచ్చాయి.



# అస్తిత్వ ఉద్యమాలే నేపథ్యంగా..

**ఆధునిక సాహిత్యం విభిన్న రీతులు సంతరిం చుకుంటూ నూతనత్వాన్ని సొంతం చేసుకుంటున్నది. శైలి, నిర్మాణ పరంగా ఎప్పటికప్పుడు సరికొత్త పుంతలు తొక్కుతూ, అనేక పేర్లతో, విధానాలతో నవీన సాహిత్యం తన వర్గప్రయోజనం దిశగా అడుగులేస్తున్నది. సామాజిక చైతన్యం, వ్యవస్థ మార్పు, సాహిత్య ప్రయోజనాలు ఇలా ఆధునిక సాహిత్యం వర్గ చైతన్యాన్ని రగిలించటంలో తిరుగుబాటును, శాస్త్రీయ దృక్పథాన్ని నూరిపోయటంలో చెప్పుకోదగ్గ ప్రభావాన్ని చూపుతున్నది. సాహిత్యం ఆధునికతను సంతరించు కున్న కొద్దీ సాధారణ ప్రజలకు మరింత చేరువైంది. ఒకప్పటి సాహిత్యం అందని ద్రాక్ష అయితే ఇప్పటి సాహిత్యం అందిన అరటిపండు. ఒకప్పుడు పద్యరూపానికి, అటు పిమ్మట వచన దొంతరలకు పరిమితమైన సాహిత్యం నేడు అనేకానేక రూపాలతో, రీతులతో అలరారుతుండటం గమనార్హం.**



సాహిత్యంలో ఆధునికత కాలానికి సంబంధించినది కాదు. అది అభివ్యక్తికి సంబంధించినది. ఈ విషయాన్ని చాలామంది విమర్శకులు చెప్పి ఉన్నారు. వ్యవస్థలో మార్పుకు మొదటి కారణం ఆధునిక సాహిత్యం. కవిత్వానికి బోలెడు పేర్లు, ప్రక్రియలు ఉన్నమాట నిజం. సాధారణంగా తెలుగులో కవిత్వం అంటే భావకవిత్వం, అభ్యుదయ, దిగంబ ర, విప్లవ, స్త్రీవాద, దళిత, మైనారిటీ వంటివన్నీ కవిత్వ రీతులే. కవిత్వానికి వాహకం కావాలని చాలామంది పెద్దలు చెప్పినట్టే వస్తువో, వ్యక్తో కవిత్వంగా మారుతాడు. అనుభూతి కవిత్వంలో రూపాన్ని, భావాన్ని ఒకే తాటికి కట్టడం వల్ల గుణగణాలపరంగా కవిత్వ రీతిలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. అవన్నీ సాహిత్యాన్ని సుసంపన్నం చేసే దిశగా కొనసాగుతున్నాయి. కవిత్వం అంటే పాత్ర, స్థల, కాలానుగుణంగా సాగడం ఒక పద్ధతి. తెలుగు ఆధునిక కవిత్వంలో కవిత్వం దాదాపు వంద సంవత్సరాల క్రితమే ఆత్మాశ్రయంగా మారింది. ఇందులో కవే సజీవ పాత్రలో జీవిస్తాడు. శతక కవులైన ధూర్జటి, రామదాసు, అన్నమయ్య వారి కీర్తనల్లో ఆత్మాశ్రయాన్ని పాటించి ఆధునిక సాహిత్యానికి బాటలు వేశారు. అయితే ఈ యుగంలో తెలుగు సాహిత్య ప్రక్రియ వస్తువు, శైలి పరంగా విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిందనేది కాదనలేని నిజం. ఆంగ్ల భాష అధ్యయనం ఒకవైపు, పాశ్చాత్య భావాలను తెలుగు సాహిత్యంలో పరిశోధన చేయడం, రాజకీయ, సామాజిక ఉద్యమాలు తెలుగు సాహిత్యంలో మార్పులు తీసుకొచ్చాయి. కథ, నవలలు రాయడం మొదలు పెట్టాక సాహిత్యంలో సామాజిక చైతన్యం మొదలైంది.. గిడుగు రామ్మూర్తి పంతులు, గురజాడ అప్పారావు, వీరేశలింగం పంతులు తదితరుల వ్యవహారిక భాషా ఉద్యమంతో సాహిత్యంలో కొత్త ఒరవడి మొదలైంది. ఆంగ్ల సాహిత్య అధ్యయనం వల్ల వస్తువు శైలిలో ఎన్నో మార్పులు చోటు చేసుకున్నాయి. ఆధునికయుగంలో కవిత్వమంటే పద్యం మాత్రమే కాదు, గద్యం, వచనం, సంభాషణ ఇంకా చాలా రకా లు. సంప్రదాయ, నవ్య సంప్రదాయ, కాల్పనిక , అభ్యుదయ, విప్లవ ధోరణులతో నూతన ఆలోచనలు మేల్కొన్నాయి. తెలుగు సాహిత్యంలో అస్తిత్వ ఉద్యమాల నేపథ్యం ఎక్కువనే చెప్పాలి. సాహిత్య దృక్పథాన్ని సామాజిక విలువల్ని బట్టే నిర్ణయిస్తారు. ఛందోబద్ధమైన కవిత్వం రాసేప్పుడే వివిధ లఘు రూప కవిత్వాన్ని రాయడం చూశారు. అయితే వస్తువులో మార్పు తీసుకురావడం ఆధునిక సాహిత్య సామాజిక చైతన్యం. తెలుగులో వచన కవిత్వం ద్వారా పద్య కవిత్వంలోని ఛందస్సు నుంచి దూరంగా వచ్చేశాము. దీంతో పాటు మినీ కవిత్వం కూడా మొదలయ్యింది. రూపపరమైన అంశాలు, ప్రయోగాలు చోటు చేసుకొని వచన కవిత్వం ఉధృతంగా వస్తున్నది. ఇందులో హైకూలు, నానీలు, నానోలు, టుమ్రీలు, రెక్కలు, రవ్వలు మణిపూసలు, మొగ్గలు, కైతికాలు అని రకరకాల కవితా ప్రక్రియలు ఆధునిక కవిత్వంలో చోటు చేసుకున్నాయి. అయితే వీటన్నిటి మీద సరైన దృష్టి లేకపోవడం విచారించతగ్గ విషయం.

తెలంగాణ ప్రాంతంలో సాహిత్యం విస్తృతంగా ఉన్నప్పటికీ ప్రపంచీకరణ ఫలితంగా గత కొన్నేండ్లుగా ఆదరణ తగ్గుతోంది. ఒకనాడు ఉద్యమంలో భాగమై పోరాటంతో మమేకమైన సాహిత్యం రానురాను ఎందుకో ఉద్యమభూమికకు కొంత ఎడమైంది. అస్తిత్వ ఉద్యమ సాహిత్యాన్ని ప్రోత్సహించే ,ఆదరించే వారు తగ్గారు. తెలుగునాట సాహిత్యానికి ప్రాణాధారమైన దిన, వార పత్రికలు సాహిత్యానికి ప్రత్యేక పేజీని కేటాయించటంలో వెనుకడుగేయటం కవులకు అశనిపాతమైంది. అయితే ఆ స్థానాన్ని సామాజిక మాధ్యమాలు భర్తీచేస్తున్నాయి. కథలు, కవిత్వం తదితర సాహిత్యం పత్రికల్లో కంటే సామాజిక మాధ్యమాల ద్వారానే విస్తృతంగా రావటం గమనార్హం. వలసవాద సాహిత్యం.. దీన్నే డయాస్పో రా సాహిత్యం అంటారు. ప్రవాస సాహిత్యం అని కూడా అంటారు. ఇలాంటి సాహిత్యం కూడా ఆధునిక సాహిత్యంలో ఎక్కువగా వస్తున్నది. ఇప్పుడైతే తమకిష్టమైన పరిభాష లో ఉచితంగా రాసుకునే వీలు కలిగింది. సృజనాత్మకమైన సాహిత్యం వస్తున్నా, స్థిరమైన గొంతులు ఉన్నా నిక్కచ్చిగా ఉండాల్సినచోట నీరు గారిపోతున్నాయంటున్నారు నిపుణులు. సమాజంలో, సాహిత్యంలో ప్రజా సమూహాల భాగం చాలా అవసరం. ఏ సాహిత్య ధోరణిలోనైనా విమర్శ విరివిగా వచ్చినప్పుడే ఆ ప్రక్రియ బతుకుతుంది. ప్రజల పక్షాన ఉండాల్సిన గొంతులు పలుచబడటం వల్ల సాహిత్య కార్యాచరణ గొప్పగా జరగటం లేదనేది ఒప్పుకోవాల్సిన నిజం. సమాజంలో ప్రజల పక్షాన నిలబడ్డట్టే సాహిత్యంలో సమాజ పోకడలను రాస్తే ఆ సాహిత్యం ఎప్పటికీ తాజాగా ఉంటుంది. వేగంగా మారుతున్న కాలాన్ని బట్టే సాహిత్యం రూపొందాలి. సృజనాత్మక శక్తులను స్త్రీలు పెంపొందించుకోవాలి. బహుజన సాహిత్యాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం కూడా ఉన్నది. కాల్పనికత ఉన్న వాస్తవిక ధోరణిలో నుండే కల్పనను రాస్తే ప్రతి రాత విశ్వసనీయంగా ఉంటుంది. మంచి సాహిత్యం కొరవడటానికి సాహిత్యకారుల్లోని ద్వంద్వైఖరి కారణమవుతున్నది. ఎన్ని చెప్పినా, ఏది చెప్పినా చదువరే తీర్పు ఇచ్చేవాడు. పాఠకుడే దేవుడు ఏ సాహిత్య ప్రక్రియకు అయినా. మనిషి జీవించే హక్కుని సాహిత్యం ద్వారా కూడా పొందవచ్చు. అంత శక్తి సాహిత్యానికి ఉంది. ఎన్ని ఉద్యమాలు జరిగినా ఎన్ని పోకడలు అవలంబించినా ఇంకా కొన్ని చోట్ల సామాజికవృద్ధి జరగలేదనే చెప్పాలి. సాహిత్యం ద్వారా పర్యావరణ చైతన్యం, పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చాయి. అందుకే సాహిత్యం సమాజానికి చూపుడు వేలు. అటువంటి సాహిత్యాన్ని సుసంపన్నం చేసే అవకాశం సాహిత్యకారులు చేపట్టాలి. ఆధునిక సాహిత్యంలో ఇంకా ఇంకా మౌలిక మార్పులు రావాలి. టైంపాస్ సాహి త్యం కాకుండా ఎప్పటికీ నిలిచిపోయే అస్తి త్వ, సామాజికవృద్ధి, సమాజంలో చెడును నిర్మూలించి ప్రగతిశీలతను రక్షించుకోవడం ప్రస్తుతం ఆధునిక సాహిత్యంలో చేయవలసిన పనులు.

# ఆత్మవిశ్వాసం ఉంటే అంగవైకల్యం అడ్డు కాదు

## శ్రీలేఖ పట్టుదల కృషిని ఆదర్శంగా తీసుకోవాలి



కోదాడ అక్షిత ప్రతినిధి

ఆత్మవిశ్వాసం కృషి ,పట్టుదల, ఉన్నత లక్ష్యాల సాధనకు నిరంతర కృషి ఉంటే అంగవైకల్యం అడ్డు కాదని శ్రీలేఖ నిరూపించిందని కోదాడ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. గురువారం కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ అవార్డు గ్రహీత మౌత్ పెయింటర్ శ్రీలేఖ పెయింటింగ్ ప్రదర్శనలో ఆయన అభినందిస్తూ మాట్లాడారు. శరీరంలో తల తప్ప ఏ అవయవము కదిలించలేని స్థితిలో ఉన్న శ్రీలేఖ నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ఉన్నత స్థాయికి అందరికీ ఆదర్శంగా నిలవడం ఎంతో గర్వకారణం అన్నారు విద్యార్థినిలు తమకు ఎటువంటి లోపాలు ఉన్న ఇబ్బందులు ఎదురైనా అధైర్య పడకుండా శ్రీలేఖను ఆదర్శంగా తీసుకొని ప్రతిభవన రంగంలో రాణించాలన్నారు.మౌత్ పెయింటర్ శ్రీలేఖ మాట అన్నారు నూన్యతా భావాలకు గురై భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు.



సమాజం నుండి ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలి అన్నారు. ఆత్మవిశ్వాసమే తనకు మౌత్ పెయింటర్ గా ఎంతో గుర్తింపుని గౌరవాన్ని తెంచింది అన్నారు కళాశాల విద్యార్థుల ప్రసంగం నుండి తాను ఎంతో ప్రేరణ పొందానని విద్యార్థినిలకు కితాబిచ్చారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం శ్రీలేఖను ఘనంగా సన్మానించింది ఈ కార్యక్రమంలో అకడమిక్ అడ్వైజర్ పోతుగంటి నాగేశ్వరరావు ప్రిన్సిపాల్ డాక్టర్ పి గాంధీ అకడ మిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున రావు విద్యావేత్త గోన రెడ్డి రామలింగేశ్వరరావు పోతుగంటి పద్మ రవీందర్ రెడ్డి స్వర్ణ భారతి ట్రస్ట్ నిర్వాహకులు చెన్నకేశవరావు రాజశేఖర్ అధ్యాపకులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాలను కూల్చివేసిన ఎమ్మార్వో కృష్ణ




డెమోక్రసీ న్యూస్ ఘట్కేసర్ గురువారం 21

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఘట్కేసర్ మండల రెవెన్యూ పరిధిలోని కొండాపూర్ లో ప్రభుత్వ భూముల్లో నిర్మించిన అక్రమ కట్టడాలను గురువారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు సర్వేనెంబర్ 289, 219లలోని ప్రభుత్వంలో నిర్మించిన ఏడు ఇండ్లను కూల్చివేశారు మండల తహసీల్దార్ అధికారి కృష్ణ ఆదేశాల మేరకు డిప్యూటీ తాసిల్దార్ సందీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిరాం, జూనియర్ అసిస్టెంట్ ప్రతిభ, సిబ్బంది జెసిబి లతో ఇండ్లను కూల్చివేయించారు.

# అప్పుల బాధతో ఓ వ్యక్తి ఆత్మహత్య

చేర్యాల,డిసెంబర్ 21 అక్షిత ప్రతినిధి:

చేర్యాల మండలంలోని వీరన్నపేట గ్రామానికి చెందిన బింగి చంద్రం(30) అప్పుల బాధతో ఉరివేసుకొని మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది.గురువారం ఘటనా స్థలానికి చేర్యాల ఎస్సై దామోదర్ చేరుకొని మృతుని భార్య బింగి బాల్ లక్ష్మి పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం, తన భర్త చంద్రం కొంతకాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుండగా నష్టం రావడం వల్ల అప్పులు ఎక్కువ కావడంతో, ఆర్థిక ఇబ్బందుల వలన అప్పులు తీర్చలేక కొంతకాలంగా మానసికంగా కృంగి పోయినా కూడా, భార్య బాల్ లక్ష్మి ఏదో విధంగా కష్టపడి పనిచేసి అప్పులు తీరుద్దామని భర్తకు ధైర్యం చెప్పినా కూడా, గురువారం మృతుడు చంద్రం ధైర్యం చాలలేక గ్రామ పొలిమేరలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు, మృతునికి భార్య, ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారని తెలిపారు. పూర్తి వివరాల కోసం కేసు నమోదు చేసినట్లు ఎస్సై దామోదర్ తెలిపారు.



# పిఎం విశ్వకర్మ యోజన స్టీరింగ్ కమిటీ పిఎంవివై మెంబర్ ఎడ్ల రమేష్ కుమార్ కి బిజెపి సన్మానం





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని బృందావన్ గార్డెన్ లో గురువారం నిర్వహించిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఇటీవల భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వ కర్మ యోజన స్టీరింగ్ కమిటీ సభ్యులుగా నియమితులైన ఎడ్ల రమేష్ కుమార్ కి పార్టీ ముఖ్య నాయకులు అభినందన, సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ ప్రతిష్టాత్మంగా తీసుకువచ్చిన ఈ పథకానికి నియోజకవర్గంలో అర్హత ఉన్న వారు తప్పక దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసే వారికి బీజేపీలో తప్పక గుర్తింపు ఉంటుందన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తంరెడ్డి బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ కనపర్తి సత్యప్రసాద్, మోర్చా జిల్లా అధ్యక్షుడు సీతారాంరెడ్డి, బిజెపి కౌన్సిలర్ చిలుకూరు శ్యామ్ రమాదేవి, బీజేపీ దళిత మోర్చా జిల్లా కార్యదర్శి మంద శివ, బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ పెదమాం భరత్, సజ్జల నాగిరెడ్డి, పులి విద్యాసాగర్, జానకిరామ్రెడ్డి, జంగాలి రవి, సత్యనారాయణ, నరేష్, సోములు, నరేష్ పాల్గొన్నారు.

# విపక్షాల తీరుకు బిజెపి నిరసన



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

పార్లమెంట్ భవన మెట్లపై దేశ ఉపరాష్ట్రపతి జగదీప్ దనఖడ్ ను హాస్య ప్రదర్శన, అవమానం చేస్తూ కాంగ్రెస్, కమ్యూనిస్ట్, కుహనావాదులు దేశ ప్రతిష్టను అవమానకరంగా చూపిస్తున్న రాహుల్ గాంధీ, ప్రతిపక్ష ఇండియా కూటమిని తీవ్రంగా ఖండిస్తు బీజేపీ కేంద్ర,రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం మిర్యాలగూడ బస్టాండ్ ముందు పట్టణ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ హటావో దేష్ కీ బచావో అంటూ నినాదాలు ఇస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ అవినీతి, స్కాములు లేకుండా భారతదేశాన్ని అత్యున్నత స్థానంలో నిలిపిన దేశ ప్రధానిని, బిజెపి ప్రభుత్వంను అభాసూపాలు చేయాలనీ కుట్రతో, ఐటీ అధికారుల దాడిలో 550 కోట్ల రూపాయలు దొరికిన దిరాజ్ సాహు విషయాన్నీ పార్లమెంట్ లో చర్చించకుండా దేశ ప్రజలను ప్రక్కదారి పట్టించాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ నాయకులు చేస్తున్న కుట్రగా ప్రజలందరూ గ్రహించాలని ఎలాంటి ఉగ్రదాడులు లేకుండా దేశం, కోసం దర్మం కోసం పనిచేసే మోదీ ప్రభుత్వంను మరొక్క సారి బలపరిచి దేశ అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్బంగా కోరారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన చిలుకూరి శ్యామ్, జిల్లా ఉపాధ్యక్షులు రేపాల పురుషోత్తం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కనపర్తి సత్యప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రమేష్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చల్లమ సీతారామ్ రెడ్డి, యాదగిరిరెడ్డి, మూల రాజిరెడ్డి, యాదమ్మ, సత్యనారాయణ, సైదులు, కె.వేణు, రవి, రాంప్రసాద్, బీజేవైఎం చిల్లంచర్ల అభి, భరత్ లు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ ఎన్ఎస్పి క్యాంపు మైదానంలో కల్వరి టెంపుల్ బ్రదర్ సతీష్ అధ్వర్యంలో బుధవారం రాత్రి గ్రాండ్ సెమి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ తనయుడు బత్తుల ఈశ్వర్రెడ్డీ మాట్లాడుతూ ఎమ్మెల్యే బిఎల్ఆర్ అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న కారణంగా రాలేకపోయారనీ క్రైస్తవ సోదర సోదరీ మణులకు అందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపాలన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సేవే మార్గం, ప్రేమే లక్ష్యం అనే నినాదంతో మనం అందరం కలిసి గట్టుగా పనిచేయాలని కోరుకుంటున్నానన్నారు.









# మహాలక్ష్మి పథకంలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించాలి.



**అదిలాబాద్/అక్షిత బ్యూరో**

డిసెంబర్ 9న తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ప్రారంభించారు. కానీ ఈ ఉచిత ప్రయాణంలో చాలా అనర్థాలు, నష్టాలు ఉన్నాయి, అందుకని హేతుబద్ధంగా ఈ ఉచిత ప్రయాణాన్ని సవరించాల్సి ఉంది దానికోసం రాష్ట్ర ప్రభుత్వానికి ధర్మ సమాజ్ పార్టీ కొన్ని సూచనలు చేయదల్చింది. అవి అమలు చేయాలని ఈ క్రింద డిమాండ్లను .1. %=ుజ% బస్సులో ఈ మహిళ ఉచిత ప్రయాణాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నాము.2. నెలకు లక్ష రూపాయలు సంపాదించే మహిళా ఉద్యోగస్తుల కు ఉచిత ప్రయాణాన్ని వర్తింప చేయకూడదు..3. ఈ ఉచిత ప్రయాణం ప్రభావం ఆటో కార్మికుల పై పడుతుంది తద్వారా ఆటో కార్మికులకు తీవ్ర నష్టానికి గురవుతున్నారు ఈ నష్టాన్ని భరించడానికి ఆటో నడిపే కార్మికుడికి నెలకు ?3,000 చొప్పున ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేస్తు... ఇచ్చోడ మండల తహశీల్దార్ గారికి ధర్మ సమాజ్ పార్టీ మండలనాయకులు వినతి పత్రంఅందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో %ఙూ% ధర్మ సమజ్ పార్టీ మండల కార్యదర్శి గసికంటి లక్ష్మణ్ గారు, కోశాధికారి ప్రవీణ్, కిరణ్ , బొప్పారపు రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ దరఖాస్తులను పరిష్కరించాలి

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

ఓటరు జాబితా సవరణలో భాగంగా ఫారం 6,7,8 దరఖాస్తులను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జండగే తహసీల్దారులకు సూచించారు.గురువారం నాడు కాన్ఫరెన్స్ హాలులో ఆయన తాసిల్దారులతో సమావేశమై ఈనెల 16వ తేదీ వరకు వచ్చిన అన్ని రకాల దరఖాస్తులను పరిష్కరించాలని, ఒకే పోలింగ్ కేంద్రం లేదా ఒకే నియోజకవర్గంలో రెండు చోట్ల ఓట్లు ఉన్న వాటిని సరిచేయాలని, ఫోటోలలో తప్పులుంటే ఫారం 8 ద్వారా సరి చేయాలని, పోలింగ్ కేంద్రాల పేర్లు తప్పుగా ఉంటే సరి చేయడానికి ప్రతిపాదనలు పంపాలని, ఈనెల 31 తేదీలోగా ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అన్ని రకాల టీముల వివరాలను సిద్ధం చేయాలని తెలిపారు.సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరా చారి, తహసిల్దారులు పాల్గొన్నారు.



# మనిషి బతికే ఉన్నాడు

(బతికున్న వారి గురించి గౌరవంగా మాట్లాడు. కాని గతించిన వారి గురించి కేవలం నిజాలే చెప్పు) 18వ శతాబ్దపు ఫ్రెంచ్ పునరుజ్జీవనోద్యమ మహాకవి వోల్టెయిర్ అన్న మాటల సందర్భం వేరు కావచ్చు!. నేడు దేశంలోని పరిస్థితుల దృష్ట్యా, మరీ ముఖ్యంగా మతోన్మాదం వెర్రితలలు వేస్తున్న ఉత్తర భారత దేశానికి చెందిన సోనూ కుమార్ చిందించిన రక్తం నేర్పిన నిజమేమంటే మనుషుల కోసం మనుషులు స్పందిస్తారు. బాధ పడతారు. అవసరమైతే రక్త తర్పణం చేస్తారు. పటాన్‌చెరు పక్కనే జాతీయ రహదారిపై ఉన్న ముత్తంగి గ్రామం. ఆకలి ఒక చోటికి చేర్చిన వలస కూలీలు సోనూ కుమార్, అబేద్ అలీలు. ఎవరికి ఎవరూ ఏమీ కాని రెండు కుటుంబాలు. ఒకరిది బీహార్. మరొకరిది అస్సాం. పక్క పక్క ఇళ్లవారు కాదు కదా, పక్క రాష్ట్రాల వారు కూడా కాదు. ఏ బంధమూ లేని ఆ ఇద్దరినీ కలిపిన స్వేద బంధమే పేగు బంధాన్ని మించి పెనవేసుకుంది. మొన్న ఆదివారం ఆకలేసి అబేద్ అలీ నాలుగేళ్ల కొడుకు ఏడ్చి ఉండకపోతే, ఆ పిలగాడి ఏడుపు ఆ గుడిసె లోనుండి ఈ గుడిసెలోకి వినపడకపోయుంటే, దానికి సోనూ కుమార్ గుండె చలించకపోయుంటే నేడు విగత జీవులైన ఆ ఇద్దరూ సజీవులుగా ఉండి ఉండేవారు. బిస్కెట్ ప్యాకెట్ కోసం ఆ పిల్లవాణ్ణి ఎత్తుకుని నల్లతాచు లాంటి ఆ రోడ్డును దాటి బిస్కెట్ పాకెట్‌తో విజయుడై తిరిగి వస్తూండగా దూసుకొచ్చిన నాలుగు చక్రాలకు బలైనా రివురూ! ఆ రోడ్డుకు అది అలవాటే. చతుష్పాద జంతువు లెన్ని చావట్లే!? ఏ రాష్ట్ర ఓటర్ల లిస్టులో లేని కార్మికులకూ ఆ చావులు అలవాటే! నిజమే! పాతికేండ్ల సోనూ కుమార్, నాలుగేండ్ల రంజాన్ అలీ కలిపి నాలుగు కాళ్లే సుమా! పోలీసు దర్యాప్తు సా%ౖా% గుతుందో, గుర్తు తెలి యని వాహనం ధ కొందని ఆగుతుందో తెలియదు! ఏడ్చే కండ్లే లేకపోతే దర్యాప్తు 'పాపం'! ముందుకేమి పోతుంది?!పరివార మూకకు ఇదొక అనుభవాన్ని నేర్పితే, మతో న్మాదంపై అహరహం పోరాడే శక్తులకు మరొక విలువైన పాఠాన్నందిస్తుంది. 'తురకోడి' బిడ్డ కోసం ఒక హిందూ 'ఆత్మ' విలవిల్లాడట మేంటని మతోన్మాదుల ఆలోచన! 'మిథిలా' నగరం బీహార్, ఝూర?ండ్‌ల నడుమనుంటుందని గూగుల్ తల్లి చెబుతోంది. ఆ మిథిల లోనే సాక్షాత్తు జనక మహారాజు (ఆ రోజు కూలీలెవరూ పన్లోకి వచ్చుండక పోవచ్చు!) పొలం దున్నుతూంటే ఒక పెట్టె దొరికింది. దాన్లో బిడ్డ సీతమ్మ దొరికిందని పురా ణాల్లో ఉంది. అందుకే అక్కడ సీతాజన్మస్థాన ఆందోళనకు గోచీలెగ్గడ్తున్నారు. బీహార్, జార?ండ్‌లు ప్రస్తుతానికి బీజేపీకి కొరకరాని కొయ్యలుగా ఉన్నాయి. పన్లో పనిగా వాటి 'పనీ' పూర్తి చేయొచ్చు. పార్లమెంటు ఎన్నికల నాటికేమవుతుందో చూద్దాం. సోనూకుమార్ లాంటి 'ఆత్మ'లకు విరుగుడుకు ప్రయత్నాల్లో 'పరివార'ముంటుంది. హిందూత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాడే వారికి ఈ ఘటనిచ్చే



ఆలంబనే మంటే అది ఉత్తరమా, దక్షిణమా, తూర్పా, పడమరా అన్న తేడా లేకుండా హిందూ ముస్లిం చీలిక ఇంకా సమాజం లో కిందిస్థాయికి దిగలేదు. ముఖ్యంగా ఫ్యాక్టరీ ఉత్పత్తి విధానం కార్మికుల్లో తెచ్చిన ఐక్యత సజీవంగా ఉంది. మొన్నటి రైతు ఉద్యమం సహరాన్‌పూర్‌లో ముస్లిం, సిక్కు రైతుల్ని ఐక్యం చేసిన తీరు, ముజఫర్‌పూర్‌లో దళిత రైతులు, ముస్లిం రైతులు చెట్టాపట్టాలేసుకుని నడిచిన తీరు చూశాం. వర్గపోరాటం ప్రజల మధ్య తెచ్చే ఐక్య ప్రాధాన్యతను అర్థం చేసుకుంటే మతోన్మాదంపై పోరాడే శక్తులకు వెయ్యేనుగుల బలం వస్తుంది. నేడు ఒక పక్క బుల్డోజర్ రాజ్యంలో దాడులు దౌర్జన్యాలు ముస్లిములపై సాగు తున్నా మొన్న ప్రపంచ కప్‌లో భారత దేశాన్ని విజయం అంచుకి తీసికెళ్లిన మొహ్మద్ షమి ఉత్తరప్రదేశ్ వాడే. గతంలో ప్రత్యర్థి టీమ్‌ల వెన్నులో చలి పుట్టించిన ఇర్ఫాన్ పఠాన్ ముస్లింల ఊచకోత సాగిన గుజరాత్ వాడు. దేశ స్వాతంత్ర్యం కోసం మొదలుపెట్టి ఆటల్లో దేశాన్ని విజయ పథంలో నడిపేందుకు ప్రయత్నించే వారి వరకు దేశంలో జరిగే రాజకీయ పరిణామాలతో ప్రభావితం కాని వారే వీరందరూ! ఈ కుండ పాలలో ఉప్పు కల్లు వేసేం దుకు పొంచి ఉన్న శక్తులను గమనించాలి. అందుకే, గుండెలకే కండ్లుంటే వాటి నిండా బిందెలకొద్దీ నీళ్లుంటే ముత్తంగి లాంటి ఘటనలకు బడబాగ్నులు బద్దలై సునామీలు విరుచుకుపడవా!

**ముత్యాల రమేష్**

## కూకట్ పల్లి జెఎన్టియులో నేడు గ్లోబల్ అల్యూమిని మీట్.

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

హైదరాబాద్ కూకట్ పల్లి లోని జేఎన్టీయూలో శుక్రవారం గ్లోబల్ అల్యూమిని మీట్ ఏర్పాటు చేసినట్లు యూనివర్సిటీ ఉపకులపతి ప్రొఫెసర్ కట్ట నరసింహారెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం డైరెక్టర్ సురేష్ కుమార్, రెక్టర్ గోవర్ధన్, రిజిస్ట్రార్ మంజూరు హుస్సేన్ తో పాటు ప్రజా సంబంధాల అధికారి ప్రసన్న, తదితరులు పాల్గన్నారు.

## మాధవరం క్యాంపు కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు..



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో పలువురు పాస్టర్ల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే చేతులమీదుగా దుస్తువులను పంపిణీ చేశారు. సుమారు 200 మంది పాస్టర్లకు సొంత నిధులతో దుస్తువులను అందజేశారు. క్రిస్టియన్ మైనారిటీలకు పవిత్రమైన క్రిస్మస్ వేడుకలను అందరూ సుఖ సంతోషాల తో ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సబిహ గౌసుద్దిన్, ముద్దం నరసింగ్ యాదవ్, డేవిడ్, రత్నం,పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్మన్- వైస్ చైర్మన్‌లపై కలెక్టర్‌కు కౌన్సిలర్ల ఫిర్యాదు

చేర్యాల,డిసెంబర్ 21 అక్షిత ప్రతినిధి:సిద్దిపేట జిల్లా చేర్యాల మున్సిపల్ కౌన్సిలర్లుగా 2020లో ప్రజా ప్రతినిధులుగా ప్రజల చేత ఎన్నుకోబడిన మేము, వార్డులలో ప్రజలకు సేవ చేసేందుకు వెళ్లలేక బాధపడుతున్నాము. చైర్ పర్సన్ మరియు వైస్ చైర్మన్ వర్క్ లో గాని, పట్టణ అభివృద్ధి విషయంలో గాని మాకు సహకరించడం లేదని, మమ్మల్ని కలుపుకోకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తు పాలన సాగిస్తున్నారు. కనుక చైర్మన్ అంకుగారి స్వరూప రాణి శ్రీధర్ రెడ్డి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి లపై అవిశ్వాస తీర్మానంపై, కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీలకు చెందిన 9 మంది కౌన్సిలర్లను కలిసి గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగర్వాల్ ఐఏఎస్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు చేసిన వారిలో కౌన్సిలర్లు మంగోల్ చంటి, పచ్చిమట్ల సతీష్, ఆడెపు నరేందర్, ఉడుముల ఇన్నమ్మ, ముత్యాల తార, జుబేదా బేగం,లీల, చెవిటి లింగం, సందుల సురేష్ ఉన్నారు.



## కొమ్మూరి పరామర్శ

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

గురువారం రోజున జనగామ జిల్లా తరిగొప్పుల మండలం, తరిగొప్పుల ఎంపీటీసీ అర్జుల మధుసూదన్ రెడ్డి తల్లి అర్జుల భారతమ్మ మరణించగా వారి పార్థీవదేహానికి పూల మాల వేసి వారి కుటుంబాన్ని పరామర్శించిన, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జనగామ నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి .ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సబ్ స్టేషన్ లో గ్రీవెన్స్ డే

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

గరిడేపల్లి మండల కేంద్రములోని విద్యుత్ సబ్ స్టేషన్లో శుక్రవారం విద్యుత్ వినియోగదారుల కోసం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ రావిరాల నగేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు . ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఈ గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు . ఈ గ్రీవెన్స్ డేకు విద్యుత్ శాఖ డివిజన్ , జిల్లా , మండల అధికారులు అందరూ పాల్గొంటారని ఆయన తెలిపారు . విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తారని తెలిపారు .

# మురళీధర్ రావును కలిసిన బాలనగర్ బిజెపి పార్టీ యువకులు

**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

బాలానగర్ డివిజన్ కు చెందిన బీజేపీ పార్టీ యువజన కార్యకర్తలు, బీజేపీ నేషనల్ జనరల్ సెక్రటరీ, మధ్యప్రదేశ్ ఇంచార్జ్, మురళీధర్ రావును గురువారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులపై,రానున్న పార్లమెంట్ ఎలెక్షన్ లో పార్టీ విజయావకాశాలపై ఆయన దిశానిర్దేశం చేయ డం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్ర. దీపక్ గౌడ్,ముద్దాపురం మణి శంకర్ గౌడ్, చిన్నబాగుల సాయికుమార్,కల్యాణ్, చేతన్, వినయ్ వెంకట్, వినయ్, రాకేష్,నవీన్,అభి,ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి జెఎన్టియులో నూతన ప్రిన్సిపాల్ కార్యాలయం ప్రారంభం...



**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

కూకట్ పల్లి జెఎన్టియూ వర్సిటీ క్యాంపస్ లో గల ఐ ఎస్ టి బిల్డింగ్ లో నూతన ప్రిన్సిపాల్ కార్యాలయాన్ని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కట్టా నర్సింహా రెడ్డి గురువారం ప్రారంభించారు.ప్రిన్సిపాల్ గా నియామకం పొందిన డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి కాలేజీ లో అనేక సంస్కరణలు చేపట్టారు. ప్రిన్సిపాల్ ఆఫీస్ ప్రారంభం చేస్తూ వైస్ ఛాన్స లర్ కట్టా నర్సింహా రెడ్డి మనది సాంకేతిక యూనివర్సిటీ కాబట్టి ముందు మనం మన వద్ద ఉన్న సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగం లో కి తెచ్చుకోవాలి అన్నారు.ప్రిన్సిపాల్ ఆఫీస్ సకల సౌకర్యలతో ఉన్నదనీ అన్నారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్టర్ డా.మంజూరు హుసేన్‌రెక్టర్ డా.గోవర్ధన్, డా.తార కళ్యాణి, వైస్ ప్రిన్సిపాల్ డా. జీ.వి నర్సింహా రెడ్డి అన్ని డిపార్ట్మెంట్ ల హెచ్ఓడి లు ఆయా డిపార్ట్మెంట్ ల యూనివర్సిటీ డైరెక్టర్స్ ప్రొఫెసర్స్, జాయింట్ రిజిస్టర్ మాధవ రెడ్డి టీచింగ్ నాన్ టీచింగ్, పొరుగు సేవ ల ఉద్యోగులు పాల్గొన్నారు.

# కూకట్‌పల్లి బిజెపి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం...


**కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

పార్లమెంట్లో భారత ఉపరాష్ట్రపతిని కాంగ్రెస్ పార్టీ ఎగతాళి చేయ డం భారతీయ జనతా పార్టీ తప్పు పట్టింది దానికి అనుగుణంగా ఇండియా కూటమి మరియు కాంగ్రెస్ పార్టీ ఉపరాష్ట్రపతికి బహి రంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ గురువారం కూ కట్పల్లి నియోజకవర్గంలో కూకట్పల్లి బిజెపి ఆఫీస్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమం కూకట్పల్లి అసెంబ్లీ బిజెపి కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కూకట్పల్లి బిజెపి ఇన్చార్జ్ మాధవరం కాంతారావు, సూర్య రావు,బిజెపి కార్పొరేటర్ మహేందర్ వివిధ డివిజన్ అధ్యక్షులు హాజరయ్యారు.

# దరిపల్లి అనంత రాములు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియామకాలు

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామ శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు నిన్న ప్రముఖ హిందుస్థాన్ కోకోకోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా అర్హత ప్రతిభ కలిగిన 25 మందిని ఎంపిక చేసి వారిని తదుపరి ఇంటర్వ్యూలకి సెలెక్ట్ చేయడం జరిగింది.ఈ క్యాంపస్ ప్లేస్మెంట్ డ్రైవ్ కి చుట్టుపక్కల ఉన్న ఖమ్మం భద్రాచలం ఇల్లందు మహబాద్ వరంగల్ సూర్యాపేట మిర్యాలగూడ యాదాద్రి భువనగిరి హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు.ఈ ప్రాంగణ నియామకాలకి హిందుస్థాన్ కోకోకోలా బేవరేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి తరఫున సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఆర్గనైజేషన్ రిక్రూటర్ భాగస్వామి హెచ్ఆర్ ప్రతినిధులు కుమారస్వామి కుమరేష్ మహమ్మద్ మరియు కోటేశ్వరరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దరిపల్లి కిరణ్ ప్రిన్సిపాల్ మరియు ప్లేస్మెంట్ ఆఫీసర్ మాట్లాడుతూ కళాశాలలో ప్లేస్మెంట్ ప్రక్రియ నిరంతరంగా సాగుతుందని అర్హత ఉన్న ప్రతి ఒక్క విద్యార్థి ప్లేస్మంటే లక్ష్యంగా మా కళాశాల దరిపల్లి ప్లేస్మెంట్ వింగ్ పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దరిపల్లి



విద్యాసంస్థల అధినేత మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి కిరణ్ మాట్లాడుతూ కళాశాల నుండి కంపెనీలకు మా దగ్గర నుంచి వచ్చిన ప్రతి విద్యార్థిని విద్యార్థులు పంపించే విధంగా పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్లేసెమెంట్ ఆఫీసర్ ప్రవీణ్ కళాశాల సిబ్బంది రవిచంద్ర ప్రభాకర్ ప్రసన్న పుల్లయ్య రవికుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని జాబ్ మేళాను విజయవంతం చేశారు.

# ప్రతి ఫిర్యాదుపై క్షేత్రస్థాయిలో విచారణ జరపాలి : పోలీస్ కమిషనర్

**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

బాధితుల ఫిర్యాదులను విచారణ జరిపి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా సమస్యను చట్టపరిధిలో పరిష్కారించాలని పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రీవేన్స్ డే కార్యక్రమంలో గురువారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగింది. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 20 మంది బాధితుల ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఫిర్యాదులో అధికంగా భూ వివాదాలు కుటుంబ వ్యక్తిగత సమస్యలతో పాటు ఆర్థిక లావాదేవీలు భార్యభర్తల సమస్యలపై వచ్చిన బాధితుల ఫిర్యాదులను పరిశీలించారు. ఫిర్యాదలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశించారు.

# ఆకస్మిక తనిఖీ...

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మార్ పింకేశ్ కుమార్,

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ పురపాలక కార్యాలయాన్ని గురువారం నాడు అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థల) పర్మర్ పింకేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ కార్యాలయ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, పరిశుభ్రత, త్రాగునీరు, విద్యుత్ సరఫరా, ప్రజా ఆరోగ్యం పై తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత విభాగాల సిబ్బందినీ వివరాలు అడిగి తెలుసుకున్నారు, పురపాలక సంఘం పరిధిలోని ప్రతి ఇంటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పౌర సేవలు అందించాలని పరిశుభ్రత తడి చెత్త -పొడి చెత్త సేకరణ, ప్రజా ఆరోగ్యం, టౌన్ ప్లానింగ్ విభాగం తదితర విభాగాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అదనపు కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ బి.చంద్రమౌళి నీ ఆదేశించారు,ఈ కార్యక్ర మంలో జనగామ పురపాలక సంఘం చైర్పర్సన్ శ్రీమతి పోకల జమున లింగయ్య, మున్సిపల్ కమిషనర్ చంద్రమౌళి, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.



# కల్మలచెరువు గ్రామానికి బస్సు పునరుద్ధరించాలి.

## గ్రామ సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాం రెడ్డి.



**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

ఈరోజు మిర్యాలగూడ బస్ డిపో అసిస్టెంట్ మేనేజర్ సంధ్యారాణి ని కలిసి వినతి పత్రం ఇస్తూ, కల్మలచెరువు గ్రామానికి ప్రతిరోజు మూడు ట్రిప్పుల బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని కల్మలచెరువు గ్రామ సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాం రెడ్డి కోరారు. ఈ బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు వృద్ధులకు మరియు గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా అసిస్టెంట్ మేనేజర్ కు సర్పంచ్ తెలిపారు. బస్ డిపో అసిస్టెంట్ మేనేజర్ ను కలిసిన వారిలో బచ్చలకూరి మట్టయ్య, మూలగుండ్ల సీతారాం రెడ్డి, మీసాల యోహాన్ , బాలస్వామి , నరేష్ తదితరులు వున్నారు.